

# ఎల్లో సింగం
YELLOW SINGAM

డిజిటల్ న్యూస్ పేపర్ || ఎడిటర్ సూర్యచౌదరి

సంపుటి: 1 | సంచిక: 312 | పేజీలు 12 | వెల 4/- | సోమవారం 3 నవంబర్ 2025







## దీప్తి మ్యాజిక్, షెఫాలీ సునామీతో

# ప్రపంచకప్ భారత్ సొంతం

*భారత మహిళల క్రికెట్ చరిత్రలో అజరామరమైన క్షణం! 2025 వన్డే ప్రపంచకప్ ఫైనల్లో హర్మన్‌ప్రీత్ కౌర్ నాయకత్వంలోని టీమిండియా విజృంభించింది. నవీ ముంబయి వేదికగా ఆదివారం జరిగిన ఈ ఉత్కంఠభరిత పోరులో భారత్ 52 పరుగుల తేడాతో సౌతాఫ్రికాను చిత్తుచేసి ప్రపంచకప్‌ను తొలిసారిగా ముద్దాడింది. 47 ఏళ్ల నిరీక్షణకు ముగింపు పలుకుతూ భారత అమ్మాయిలు విజయం అక్షరాలా చరిత్రగా మలిచారు. షెఫాలీ వర్మ ఆల్‌రౌండ్ ప్రదర్శన, దీప్తి శర్మ ఐదు వికెట్లు, అమన్‌జోత్ కౌర్ అద్భుత త్రో – ఈ ముగ్గురి ప్రదర్శనతో భారత జట్టు గెలుపు సింహాసనం అధిరోహించింది. అభిమానులతో నిండిన మైదానంలో "వందేమాతరం" నినాదాలు మార్మోగుతుండగా, టీమిండియా జెండా ఆకాశంలో ఎగిరింది. ఈ విజయం కేవలం ట్రోఫీ కాదు – దేశ గౌరవం, మహిళా శక్తి, కఠినశ్రమకు ప్రతీక!*

- వందేమాతరం గర్జనలో టీమిండియా జయహో!
- వర్మ-శర్మ అద్భుత ప్రదర్శనతో భారత్ ఘన విజయం
- అమన్ జోత్ కౌర్ మెరుపు త్రో, స్టన్నింగ్ క్యాచ్ టోర్నీ హైలైట్‌గా
- దీప్తి శర్మ 'ఫైవ్ ఫర్'తో సఫారీ ఇన్నింగ్స్ కుప్పకూలింది
- సౌతాఫ్రికాపై 52 పరుగుల తేడాతో భారత్ గెలుపు
- షెఫాలీ వర్మ ఆల్‌రౌండ్ షోతో రాణించింది
- లారా వోల్వార్డ్ ఒంటరి పోరాటం వృథా
- అభిమానుల హర్షధ్వానాల మధ్య హర్మన్‌సేన ప్రపంచకప్‌ను ముద్దాడింది
- ఎన్నో ఏళ్ల నిరీక్షణకు తెర.. భారత్‌కు కొత్త చరిత్ర



# లండన్‌లో సీఎం చంద్రబాబు దంపతులు

- అపూర్వ స్వాగతం పలికిన తెలుగు ప్రజలు
- వ్యక్తిగత పర్యటనలో లండన్‌లో చేరిన సీఎం దంపతులు
- ఐఓడి సంస్థ నుంచి రెండు ప్రతిష్టాత్మక అవార్డులు అందుకోనున్న నారా భువనేశ్వరి
- నేడు పారిశ్రామిక వేత్తలతో సీఎం చంద్రబాబు వరుస సమావేశాలు
- సీఐఐ రౌండ్ టేబుల్ సమావేశం
- భారతీయ హైకమిషనర్‌తో ప్రత్యేక సమావేశం
- తెలుగు గౌరవానికి మరో చారిత్రక ఘట్టం

## ప్రపంచకప్ విజేతగా భారత్!

### - సీఎం చంద్రబాబు నాయుడు

భారత మహిళా క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది! రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోషల్ మీడియా వేధికగా పోస్ట్ తెలిపారు. 'మన కూతుళ్లు ప్రపంచకప్ గెలిచి మొత్తం దేశాన్ని గర్వపడేలా చేశారు. వారి అసాధారణ ప్రదర్శన, నిరంతర పట్టుదల, అడ్డగట్టలేని ఆత్మశక్తి ప్రతి భారతీయుడికి ప్రేరణ ఇచ్చింది. మన చాంపియన్లకు హృదయపూర్వక అభినందనలు!

ఈ విజయం సౌతాఫ్రికాతో ఫైనల్ మ్యాచ్‌లో సాధారణ కాకుండా అద్భుతమైన ప్రదర్శన ద్వారా వచ్చినది. భారత మహిళల జట్టు బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ అన్ని రంగాల్లో ఘన విజయం సాధించి, దేశానికి చరిత్రరాసిన గర్వకారణం అవుతుందని తేల్చిచెప్పింది.

## భారత మహిళల చరిత్రా ఘట్టం!

### ఐసిసి వన్డే ప్రపంచకప్ 2025ను టీమిండియా సొంతం: మంత్రి లోకేష్

భారత్ వరల్డ్ చాంపియన్స్! మన బ్లూ మహిళలకు ఇది చారిత్రక రాత్రి." 2025 ఐసిసి మహిళల వన్డే ప్రపంచకప్‌లో భారత మహిళల జట్టు సుప్రసిద్ధ సౌతాఫ్రికాను ఓడించి చరిత్ర సృష్టించింది. ఈ విజయం భారత క్రికెట్‌లో మహిళా శక్తికి నూతన కీర్తి, ప్రేరణగా నిలిచిందని సోషల్ మీడియా వేధికగా మంత్రి లోకేష్ పోస్ట్ తెలిపారు. ఆదివారం ఫైనల్‌లో భారత యువ జట్టు హృదయశక్తి, ధైర్యం, నైపుణ్యం అన్నీ ప్రదర్శించింది. షెఫాలీ వర్మ 87 పరుగులతో అద్భుత ప్రదర్శన ఇచ్చి మ్యాచ్ టోన్‌ని సెట్ చేశారు, కాగా దీప్తి శర్మ ఒత్తిడిని అధిగమించి బౌలింగ్, బ్యాటింగ్‌లో అసాధారణ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో జట్టుకు విజయాన్ని ఖాయం చేశారు. మరింత అద్భుతం – ఆంధ్రప్రదేశ్ యువ తార శ్రీ చరణి, తన స్పిన్ ప్రదర్శనతో సౌతాఫ్రికా జట్టును పీడనలో పెట్టింది. నారా లోకేష్ చెప్పినట్టు, "ఆమె పేరు గుర్తుంచుకోండి.. ఆమె భవిష్యత్తులో గొప్ప శిఖరాలను చేరుతుంది.

ఈ విజయం కేవలం ఒక ట్రోఫీ మాత్రమే కాదుబీ భారత యువత, క్రికెట్ అభిమానులందరికీ ప్రేరణ, మహిళా క్రీడలో సాధన, పట్టుదల, ధైర్యం ప్రతీకగా నిలుస్తుంది. మైదానంలో వందేమాతరం నినాదాలతో భారత జట్టు సంబరాలు జరిపింది, దేశ గర్వంతో నిండిపోయింది.

# లండన్‌లో సీఎం చంద్రబాబు దంపతులు

- అపూర్వ స్వాగతం పలికిన తెలుగు ప్రజలు
- వ్యక్తిగత పర్యటనలో లండన్‌లో చేరిన సీఎం దంపతులు
- ఐఓడి సంస్థ నుంచి రెండు ప్రతిష్టాత్మక అవార్డులు అందుకోనున్న నారా భువనేశ్వరి
- నేడు పారిశ్రామిక వేత్తలతో సీఎం చంద్రబాబు వరుస సమావేశాలు
- సీఐఐ రౌండ్ టేబుల్ సమావేశం
- భారతీయ హైకమిషనర్‌తో ప్రత్యేక సమావేశం
- తెలుగు గౌరవానికి మరో చారిత్రక ఘట్టం







**అమరావతి, నవంబర్ 2(ఎల్లో సింగం):** వ్యక్తిగత పర్యటన నిమిత్తం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు... సతీమణి భువనేశ్వరితో కలిసి ఆదివారం లండన్ చేరుకున్నారు. విమానాశ్రయంలో లండన్ తెలుగు కుటుంబాలు సీఎం చంద్రబాబు దంపతులకు ఘన స్వాగతం పలికాయి. తమకు స్వాగతం పలకడానికి వచ్చిన వారిని చంద్రబాబు దంపతులు ఆత్మీయంగా పలకరించారు. ఈ నెల 4వ తేదీన ఎన్టీఆర్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ, హెరిటేజ్ ఫుడ్స్ ఎండీ నారా భువనేశ్వరికి ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ సంస్థ రెండు అవార్డులు అందించనుంది. డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ 2025 అవార్డు అందించనుంది. అలాగే, హెరిటేజ్ ఫుడ్స్ కు ఎక్స్ లెన్స్ ఇన్ కార్పోరేట్ గవర్నెన్సు విభాగంలో లభించిన గోల్డెన్ పీకాక్ అవార్డును భువనేశ్వరి అదే వేదికపై అందుకోనున్నారు. విశిష్ట వ్యక్తిగా పేర్కొంటూ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ సంస్థ నారా భువనేశ్వరిని డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ అవార్డు 2025కు ఎంపిక చేసింది. ప్రజాసేవ, సామాజిక ప్రభావం అంశాల్లో కీలకంగా పని చేసినందుకు గానూ ఈ డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ అవార్డును సంస్థ ఆమెకు అందించనుంది. ఎక్స్ లెన్స్ ఇన్ కార్పోరేట్ గవర్నెన్సులో హెరిటేజ్ ఫుడ్స్ ఎండీ హెూదాలోనూ భువనేశ్వరి గోల్డెన్ పీకాక్ అవార్డు అందుకోనున్నారు. ఎఫ్ఎంసీజీ విభాగంలో హెరిటేజ్ ఫుడ్స్ కు జాతీయ స్థాయిలో ఎక్స్ లెన్స్ ఇన్ కార్పోరేట్ గవర్నెన్సు విభాగంలో గోల్డెన్ పీకాక్ అవార్డుకు ఐఓడీ ఎంపిక చేసింది.

## పారిశ్రామిక వేత్తలతో సీఎం భేటీలు

ఇక సీఎం చంద్రబాబు లండన్ లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొనున్నారు. విశాఖలో ఈ నెల 14, 15 తేదీల్లో జరుగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు అక్కడి పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించనున్నారు. దీనికి సంబంధించి సోమవారం వివిధ పరిశ్రమలు, సంస్థలకు చెందిన ప్రతినిధులను కలవనున్నారు. అక్టోపస్ ఎనర్జీ గ్రూప్ డైరెక్టర్ క్రిస్ ఫ్రిట్జ్ గెరాల్డ్, హిందూజాకు చెందిన వివిధ సంస్థల ఛైర్మన్లు అశోక్ హిందూజా, ప్రకాష్ హిందూజా, షోమ్ హిందూజాలతో సీఎం భేటీ కానున్నారు. ఇక రోల్స్ రాయిస్ గ్రూప్ చీఫ్ ట్రాన్సఫర్మేషన్ ఆఫీసర్ నిక్కీ-గ్రాడీ స్మిత్, శ్రామ్ అండ్ మ్రామ్ సంస్థ ఛైర్మన్ శైలేష్ హీరానందాని, శ్యామ్ కో హెూల్డింగ్స్ ఛైర్మన్ సంపత్ కుమార్, ఆ సంస్థ సీఈఓ, డైరెక్టర్లు వైద్యనాథన్, అశ్వినీ సంపత్ కుమార్ లతో పాటు కొసరాజు గిరిబాబు వంటి వారితో సీఎం వరుస సమావేశాల్లో పాల్గొనున్నారు. మరోవైపు వివిధ సంస్థల ప్రతినిధులతో వరుస సమావేశాలు ముగిసిన తర్వాత వివిధ పారిశ్రామిక వేత్తలతో సీఐఐ నేతృత్వంలో జరగనున్న రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొననున్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో బ్రిటిష్ హెల్త్ టెక్ ఇండస్ట్రీ, ఏఐ పాలసీ ల్యాబ్, అరూప్, ఏథెనియన్ టెక్, ఫిడో టెక్, పీజీ పేపర్ కంపెనీ, నేషనల్ గ్రాఫెనీ ఇన్సిటిట్యూట్, వార్విక్ మాన్యుఫాక్చరింగ్ వంటి సంస్థలకు చెందిన ప్రతినిధులు రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొననున్నారు. అలాగే లండన్ లోని ఇండియన్ హైకమిషనర్ దొరైస్వామితో సీఎం చంద్రబాబు సమావేశం కానున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు, ఏయే రంగాల్లో ఏయే రకాల పరిశ్రమలు ఏర్పాటు అవుతున్నాయనే అంశాన్ని దొరైస్వామితో జరపనున్న భేటీలో ముఖ్యమంత్రి వివరించనున్నారు.











**నవీ ముంబైలో మహిళల క్రికెట్ వరల్డ్ కప్ ఫైనల్‌లో మంత్రి లోకేష్ దంపతులు**

# బాధిత కుటుంబాల వెన్నంటే ప్రభుత్వం - మీ కోసం మేమున్నాం

- బాధిత కుటుంబాలకు ధైర్యం నింపిన కేంద్ర, రాష్ట్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, అచ్చెన్నాయుడు
- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన కేంద్ర-రాష్ట్ర మంత్రులు
- టెక్కలి నియోజకవర్గంలో మృతుల కుటుంబాలకు రూ. 15 లక్షల చొప్పున చెక్కుల అందజేత
- పలాస ఆసుపత్రిలో క్షతగాత్రులకు రూ. 3 లక్షల ఆర్థిక సాయం పంపిణీ
- సమగ్ర విచారణకు ప్రభుత్వం సిద్ధం, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు
- మంత్రి అచ్చెన్నాయుడు

అమరావతి/శ్రీకాకుళం, ఎల్లో సింగం

"మేమున్నాం మీకేం కాదని" అని భరోసా ఇచ్చిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కాశీబుగ్గ వేంకటేశ్వర స్వామి ఆలయంలో గ్రిల్స్ విరిగిన ఘటనలో ప్రాణాలు కోల్పోయిన భక్తుల కుటుంబాలను పరామర్శించిన కేంద్ర%-%రాష్ట్ర మంత్రులు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ధృవీకరించారు.ఆదివారం నాడు మంత్రి అచ్చెన్నాయుడు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి బాధితుల నివాసాలకు వెళ్లి వారి దుఃఖంలో భాగమయ్యారు. కష్ట సమయంలో ప్రభుత్వం తన బాధ్యతను పూర్తి చేస్తున్నదని, ప్రతి కుటుంబం వెన్నంటే నిలబడతామని హామీ ఇచ్చారు.

**తక్షణ సహాయం అందించిన ప్రభుత్వం**

మృతి చెందిన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ. 15 లక్షల చెక్కులను మంత్రులు స్వయంగా అందజేశారు. టెక్కలి నియోజకవర్గానికి చెందిన ముగ్గురు బాధిత కుటుంబాలకు చెక్కులు అందించారు. పలాస ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు రూ. 3 లక్షలు చొప్పున ఆర్థిక సహాయాన్ని పంపిణీ చేశారు.

ఈ ఘటనలో అనుకోని రద్దీ, ఆలయ నిర్వాహకుల తగిన ఏర్పాట్ల లోపం కారణమై ప్రమాదం సంభవించినట్లు అధికారులు వివరించారని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. ప్రైవేటు ఆలయం కావడంతో నిర్లక్ష్యం చోటుచేసుకుని ఉండొచ్చని, అయినప్పటికీ ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుని సమగ్ర విచారణ చేపడుతుందని స్పష్టం చేశారు. "ఈ దుర్ఘటనను రాజకీయాలకు అన్వయించడం సరికాదు. మానవ తప్పిదం కనిపించకపోయినా, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది" అని మంత్రి అన్నారు. "బాధితుల్లో ఎక్కువ మంది మహిళలు ఉండటం ఎంతో బాధాకరం. వారు ఎదుర్కొంటున్న పరిస్థితి మాటల్లో చెప్పలేనిది. కానీ ప్రభుత్వం మీ వెన్నంటే ఉంది. మీ కుటుంబాల పునరావాసం, అవసరమైన సహాయం అన్ని విధాలా అందిస్తాం. మీ కోసం మేమున్నాం అని మంత్రులు హామీ ఇచ్చారు.





# వచ్చే ఎన్నికల్లో 50డివిజన్లు, 4 పంచాయతీల్లో మేం గెలుస్తాం

## అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

- వచ్చే ఎన్నికల్లో 50డివిజన్లు, 4 పంచాయతీల్లో మేం గెలుస్తాం
- త్వరలోనే అనంత వెంకట్రామిరెడ్డి అక్రమ ఆస్తుల చిట్టా విప్పుతాం
- 41వ డివిజన్ జనశక్తి నగర్ లో 100కుటుంబాలు పార్టీలో చేరిక
- వైసీపీలా మాది నాయకుల పార్టీ కాదు.. కార్యకర్తల పార్టీ అన్న దగ్గుపాటి
- అర్బన్ నియోజకవర్గాన్ని టీడీపీ కంచుకోటగా మారుస్తామన్న దగ్గుపాటి

అనంతపురం ఎల్లో సింగం

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అనంతపురం నగరంలోని 50 డివిజన్లు, 4 పంచాయతీల్లో తామే గెలుస్తామని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలోని 41వ డివిజన్ జనశక్తి నగర్ కు చెందిన మైనార్టీ నాయకుడు మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో 100 కుటుంబాలు వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఎమ్మెల్యే దగ్గుపాటి వారికి కాలనీలో కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి పార్టీలో చేరినట్లు రఫీ తెలిపారు. ఎమ్మెల్యే దగ్గుపాటితో కలిసి అనంతపురం నగరాభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, అలాగే మైనార్టీల విషయంలో ప్రభుత్వం చూపుతున్న చొరవ చూసి ఎంతో మంది పార్టీలోకి వస్తున్నారన్నారు. మంత్రి నారా లోకేష్ ప్రత్యేకించి మైనార్టీల విషయంలో ఎక్కువగా ఆలోచిస్తున్నారన్నారు. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణ అనంతపురం నగరానికి చెందిన నిజాం దుబాయిలోచిక్కుకుంటే.. ఎంబసీతో మాట్లాడి తిరిగి అనంతపురం రప్పించారన్నారు. అనంతపురం నగరంలో ఇప్పటికే సీఎంఆర్ఎఫ్ చెక్కులు గతంలో ఎప్పుడూ లేనివిధంగా అందించారన్నారు. అయితే ఇందులో సగానికి పైగా మైనార్టీలకే సాయం అందినట్లు చెప్పారు. ఈ ప్రభుత్వానికి మైనార్టీలు పట్ల చిత్తశుద్ధి ఇది అన్నారు. కార్యకర్తల గురించి కానీ, ప్రజల గురించి కానీ ఆలోచించే పార్టీ తెలుగుదేశం మాత్రమేనన్నారు. వైసీపీ కేవలం నాయకులు పార్టీ అని.. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పార్టీ అన్నారు. దేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేని విధంగా కోటి మందితో సభ్యత్వం చేశారన్నారు. కేవలం వంద రూపాయలు చెల్లిస్తే ఐదు లక్షల రూపాయల వరకు ప్రమాద బీమా వర్తించేలా చేశారంటే.. నారా లోకేష్ కార్యకర్తల గురించి ఏ విధంగా ఆలోచిస్తున్నారో తెలుసుకోవచ్చున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీలు నెరవేరుస్తున్నామన్నారు. పింఛన్ల పెంపు, మెగా డీఎస్సీ, అన్న క్యాంటీన్లు, తల్లికి వందనం వంటివి ఇచ్చిన మాట ప్రకారం అమలు చేశామన్నారు. గత ప్రభుత్వంలో కక్షపూరితంగా అన్న క్యాంటీన్లను మూసివేయడం, ప్రజలకు మంచి చేసే కార్యక్రమాలను రద్దు చేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని పథకాలను మళ్లీ కొనసాగిస్తున్నారన్నారు. నిరుద్యోగ యువత పడుతున్న ఇబ్బందులు చూసి పెద్ద ఎత్తున పెట్టుబడులు, పరిశ్రమలు తీసుకొస్తున్నారన్నారు. ఇప్పటికే 12 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొచ్చారన్నారు. టెక్నాలజీని కూడా తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి తగ్గుతుందన్నారు. ఇప్పుడు విశాఖకు గూగుల్ డేటా సెంటర్ ద్వారా 87వేల 500 కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తున్నాయన్నారు. ఇప్పుడు ప్రపంచం మొత్తం విశాఖ వైపు చూస్తోందన్నారు. అనంతపురంలో కియా రాక వల్ల 35వేల మందికి ఉద్యోగాలు వచ్చాయన్నారు. ఇప్పుడు సోలార్, విండ్, ఆటోమొబైల్ పరిశ్రమలు పెద్ద ఎత్తున వస్తున్నట్లు చెప్పారు. రైతుల కోసం కూడా అనేక పథకాలు తీసుకొచ్చా రన్నారు. హంద్రీ నీవా నీటిని జిల్లాకు తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకు మాత్రమే దక్కుతుందన్నారు. ఇప్పటికే లక్ష ఎకరాలకు డ్రిప్ ఇచ్చారన్నారు. అనంతపురం నగరంలో అతి పెద్ద సమస్యగా ఉన్న డంపింగ్ యార్డ్ లో చెత్త లేకుండా చేస్తున్నామన్నారు. రోడ్లు, డ్రైనేజీలు కూడా గత ఐదేళ్లలో జరగని పనులు ఈ 16 నెలల్లో చేసి చూపిస్తున్నామన్నారు. మేయర్ వసీం అమూల్ బేబిలా తనఅంకుల్ ఏమి చెబితే అది మాట్లాడుతున్నారన్నారు. తన అంకుల్ 450 ఎకరాలు సంపాదించారంటే.. కాదు 86 ఎకరాలేనని చెబుతున్నారన్నారు. ఇప్పటికే సర్వే నెంబర్లతో సహా అన్ని ఆధారాలు బయటకు తీశామని త్వరలోనే వాటిని ప్రజల ముందు ఉంచుతామన్నారు. గత మున్సిపల్ ఎన్నికల్లో టిడిపి వారిని నామినేషన్లు వేయనివ్వకుండా దౌర్జన్యాలు చేసే అడ్డుకున్నారన్నారు. కానీ ఈ 16 నెలల చేసిన అభివృద్ధితోమేముఅన్నిస్థానాల్లోగెలవబోతున్నామన్నారు.



నాకు టికెట్ ఇచ్చినప్పుడు అనంతపురం స్థానాన్ని గెలిపించి ముఖ్యమంత్రి చంద్రబాబుకు కానుకగా ఇస్తానని చెప్పానని.. చెప్పిన మాట ప్రకారం అనంతపురం స్థానాన్ని గెలిచామన్నారు. అలాగే రెండు ఎంపీ స్థానాలు, 14 అసెంబ్లీ స్థానాలు కూడా గెలుస్తామన్నామని.. అవికూడా గెలిచి చూపించామన్నారు. వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికల్లో నగరంలోని 50 డివిజన్లు, 4 పంచాయతీల్లో కూడా గెలుస్తామని.. అనంతపురం నగరాన్ని టిడిపి కంచుకోటగా మారుస్తామన్నారు. తమ ప్రభుత్వం పట్ల ప్రజలకు ఎంతో నమ్మకం ఉందని.. అందుకే సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభకు మూడు లక్షల మందికి పైగా స్వచ్ఛందంగా తరలివచ్చి గ్రాండ్ సక్సెస్ చేశారన్నారు. తెలుగుదేశం పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు చేసిన స్వచ్ఛందంగా పార్టీలోకి వస్తున్నారని.. వారికి తగిన ప్రాధాన్యం కల్పిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి తలారి ఆదినారాయణ, టిడిపి రాష్ట్ర నాయకుడు పొట్లూరి హరికృష్ణ, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దలవాయి వెంకటనారాయణ, బెస్త సాధికార సంఘం రాష్ట్ర సమితి సభ్యుడు చేపలహరి, టిడిపి ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి వన్నూరప్ప, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు డిష్ నాగరాజు, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంఘ తేజస్విని, బీసీ సెల్ నగర అధ్యక్షుడు గోపాల్ గౌడ్, మాజీ ఎంపీపీ ఇస్మాయిల్, టిడిపి నాయకులు ఓంకార్ రెడ్డి, రియాజ్, పెద్దమారప్ప, దళావాయి, కుమార్, లోకేష్ ఆచారి, షేక్షావలి, రాధా, మణెమ్మ, చౌడమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల నుంచి వచ్చిన పలు అర్జీలను స్వీకరించిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి







అమరావతి ఎల్లో సింగం (

ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వినతులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులకు రాష్ట్ర రోడ్లు %a% భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు. నేటి ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు బనగానపల్లె మంత్రి క్యాంపు కార్యాలయంలో వివిధ వర్గాల ప్రజల నుంచి వచ్చిన పలు విజ్ఞప్తులను మంత్రి స్వయంగా స్వీకరించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బాధితుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. న్యాయబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో సంబంధిత అధికారులతో అక్కడికక్కడే ఫోన్ లో మాట్లాడి పరిష్కరించడం జరిగింది. ఎక్కువగా రెవెన్యూ సమస్యలు, ఫించన్లు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వంటి సమస్యలు ఆయన దృష్టికి రాగా ఆయా సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశించడం జరిగింది. ఈ అర్జీలు స్వీకరణ కార్యక్రమంలో ఆయా సమస్యలపై మంత్రి స్పందించిన తీరుతో బాధితుల నుంచి ఆనందం వ్యక్తం అవుతుంది. మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చారు.

# అంబేద్కర్ రాజ్యాంగ పాలన కోసం చంద్రబాబు ఆరాటం...

## పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర

### రూ. మూడు కోట్ల పదిలక్షలతో నిర్మించతల పెట్టిన పులిగుమ్మి మీదుగా బందలుప్పి తారు రోడ్డుకు ఎమ్మెల్యే విజయ్ చంద్ర శంకుస్థాపన





బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

ప్రజాస్వామ్యానికి అత్యధిక విలువలనిచ్చి, ప్రాధాన్యతచ్చి , దాన్ని రక్షిస్తూ ముఖ్యమం త్రి చంద్రబాబు నాయుడు అంబేద్కర్ రా జ్యాంగం లోని అంశాలను అమలు చేస్తూ పాలన సాగిస్తున్నారని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. పార్వతీపురం మండలంలోని పులిగుమ్మి మీదుగా బంధలుప్పి రోడ్డు పనులకు నాబార్డు కింద మంజూరైన రూ. 3.10 కోట్ల తో చేపట్టాల్సిన తారు రోడ్డు పనులకు ఆదివారం ఎమ్మెల్యే బోనెల శంకుస్థాపన చేశారు. జిల్లాకు నాలుగు తారురోడ్లు మంజూరు కాగా అందులో రెండు రోడ్లకు రూ. 7.5కోట్ల నిధులు మంజూరు చేయించి పార్వతీపురం మండలానికి ఈ రెండు రోడ్లు కేటాయించామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన రెండో రోజు నుంచే అభివృద్ధి, సంక్షేమ పథకాల వైపు అడు గులు వేశారన్నారు దీన్ని ఓర్వలేని వైకాపా నాయకులు రోడ్లపైకి వచ్చి ఫేక్ ప్రచారాలు చేస్తున్నారన్నారు. దొంగే దొంగ దొంగ అని అరుస్తున్నారని, వారి రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి ఎన్నో తప్పుడు ప్రసం గాలిస్తున్నారన్నారు. తెలుగు వాడు బాగుం డాలి, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలి, ప్రపం చంలో తెలుగువాడు ముందుండాలనే సం కల్పంతోనే చంద్రబాబు నాయుడు అహర్ని శలు ఆలోచన చేస్తున్నారన్నారు. వైసీపీ నాయకులతో ప్రజలకు పనిలేదని, జగన్మో హన్ రెడ్డి పిచ్చి పాలనపై ప్రజలు విసుగు చెందిన రాష్ట్రప్రజలు జగన్ అవసరం లేదనే భావించి కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టా రన్నారు. చంద్రబాబు చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేని వైసీపీ నాయకులు శవ రాజకీయా లు చేస్తూ ప్రజలకు తప్పుడు సందేశాన్ని అం దజేస్తున్నార న్నారు. వీటిని ప్రజలు కార్యకర్త లు తిప్పి కొట్టాలన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు ప్రజలకు ఎంతో చేరువలో ఉన్నాయన్నారు. వీటిపై ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నార న్నారు. ప్రజలకు కావలసిన అన్ని వనరులు ఈ ప్రభుత్వ హయాంలో అందుబాటులో ఉన్నాయన్నారు. విశాఖపట్నం ప్రాంతాన్ని పరిశ్రమల హబ్ గా మార్చిడి చేసి అన్ని రాష్ట్రాల్లోని, దేశాల్లోని ఉద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ఇతర దేశస్తు లతో విశాఖ లో పరిశ్రమల ఏర్పాటుకు ఒ ప్పందం కుదుర్చుకొన్నారన్నారు. రాష్ట్ర ప్రజ లు సహకరిస్తే విశాఖపట్నంను ప్రధాన కేం ద్రంగా చేసి రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేసేం దుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు, కార్యకర్తలు మరియు పట్టణ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు....

# విశేష దినాలలో సేవా కార్యక్రమాలు చేయడం ఆదర్శనీయం

## సామాజిక కార్యకర్త గాడి ఇంతియాజ్ అహ్మద్



చిట్వేల్ నవంబర్ 2ఎల్లో సింగం ప్రతినిధి

చిట్వేల్ మండలం లో సామాజిక సేవా కార్యక్రమాలకు నిలయం అయిన గాడి ఇంతియాజ్ అహ్మద్, ప్రతి విశేష దినానూ ప్రజాహితం కోసం సేవా కార్యక్రమాలు నిర్వహించడం తన జీవిత ధ్యేయంగా మార్చుకున్నారు. “మన జీవితంలో చేసే ప్రతి పని సమాజానికి ఉపయోగపడేలా ఉండాలి” అన్న సిద్ధాంతంతో ఆయన ముందుకు సాగుతున్నారు.ప్రతి పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేయడం, మొక్కలు నాటడం, పేద విద్యార్థులకు విద్యాసామగ్రి అందించడం, అనాథాశ్రమాలకు విరాళాలు అందించడం వంటి సేవా కార్యక్రమాలు ఆయనకు సంప్రదాయంగా మారాయి.తాజాగా తన పుట్టినరోజు సందర్భంగా గాడి ఇంతియాజ్ తాను చదువుకున్న చిట్వేలి జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు వెళ్లి పదవ తరగతి విద్యార్థులతో కాసేపు గడిపారు. ఈ సందర్భంగా విద్య యొక్క ప్రాముఖ్యత, క్రమశిక్షణ, నైతిక విలువలు, జీవితంలో ఉన్నత లక్ష్యాలను ఎలా ఏర్పరుచుకోవాలో వారికి వివరించారు. విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టి సరదాగా మాట్లాడారు.తదనంతరం విద్యార్థినీ విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. “పుట్టినరోజులు, పెళ్లిరోజులు, వార్షికోత్సవాలు వంటి ప్రత్యేక దినాలను వృక్షారోపణ, రక్తదానం వంటి సేవా కార్యక్రమాలతో జరుపుకుంటే అది భావితరాలకు ఉపయోగపడే సద్భావనకు మార్గం సుగమం అవుతుంది” అని అన్నారు.“మేము 30 ఏళ్ల క్రితం ఈ పాఠశాల ప్రాంగణంలో నాటిన మొక్కలు ఇప్పుడు పెద్ద వృక్షాలుగా మారి ఎంతోమందికి నీడనిస్తున్నాయి. వాటిని చూసినప్పుడల్లా నాకు సంతృప్తి కలుగుతుంది,” అని గాడి ఇంతియాజ్ గర్వంగా తెలిపారు.“కొన్ని దానాలు గోప్యంగా చేయాలి, కానీ కొన్ని సేవా కార్యక్రమాలను సమాజానికి ఆదర్శంగా చూపాలి ు అలా చేయడం ద్వారా మరెందరో ప్రేరణ పొంది సేవా మార్గంలో ముందుకు వస్తారు. నేటి పిల్లలే రేపటి పౌరులు, నేటి మొక్కలే రేపటి మహావృక్షాలు” అని విద్యార్థులకు సందేశం ఇచ్చారు.ఈ సందర్భంగా తనకు సహకరించిన ప్రధానోపాధ్యాయులు దుర్గరాజు, ఉపాధ్యాయులు ప్రసన్న, వాచ్‌మెన్ జయరామయ్య మరియు పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సరదా ఆదివారం ఆధ్యాత్మిక మజిలీ



కుప్పం నవంబర్ 2(ఎల్లోసింగం)

ఆదివారం కుప్పం నుండి గుడిపల్లి మండలం మల్లప్ప కొండ దాకా కాలినడకన ప్రయాణం చేసాం. మార్గమంతా నవ్వులు, చమత్కారాలు, చెమటతో పాటు భక్తి భావం కూడా! చివరగా శ్రీ మల్లేశ్వర స్వామి దర్శనం చేసి మనసు నిండిపోయింది. ఆ అనుభూతి మాటల్లో చెప్పలేనిది ు శరీరం అలసిపోయినా, మనసు ప్రశాంతంగా మారింది.శ్రీ మల్లేశ్వర స్వామి దర్శనం చేసి మనసు నిండిపోయింది. ఆ అనుభూతి మాటల్లో చెప్పలేనిది ు శరీరం అలసిపోయినా, మనసు ప్రశాంతంగా మారింది. స్నేహితులు, శ్రేయోభిలాషులు అందరితో కలిసి చేసిన ఈ యాత్ర ఎప్పటికీ గుర్తుండిపోతుంది.

# పేదల పాలిట కల్పతరువు..

## సీఎం రిలీఫ్ ఫండ్ : మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి..

**-పేద ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వంలో కొండంత అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి.**

**-CMRF కింద 50 మంది లబ్ధిదారులకు దాదాపు రూ. 42 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేసిన మంత్రి.**

అమరావతి ఎల్లో సింగం

కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో ముఖ్యమంత్రి సహాయనిధి (CMRF).. అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదల పాలిట వరంగా మారిందని రాష్ట్ర రోడ్లు & భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. నేడు బనగానపల్లెలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో 50 మంది లబ్ధిదారులకు రూ. 42,01,708/- విలువైన చెక్కులు మంత్రి చేతులు మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యానికి అండగా నిలుస్తూ కొండంత భరోసానిస్తోందన్నారు. అనారోగ్యం కారణంగా నిరుపేదలు ఆర్థిక ఇబ్బందులు పడకుండా రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల వెన్నంటి ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నేడు రాష్ట్రంలో ఎన్నో ప్రాణాలు నిలబెట్టిన ఘనత గౌరవ ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. కుటుంబ పెద్ద అనారోగ్యానికి గురైతే ఆ కుటుంబం అప్పుల వలలో చిక్కుకోకుండా ముఖ్యమంత్రి సహాయనిధి ఆదుకుంటుందన్నారు.. ముఖ్యమంత్రి సహాయనిధి ఆదుకుంటుందన్నారు.. చెక్కుల పంపిణీ సందర్భంగా



వైద్య సహాయం అందుకున్న రోగుల ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని.. వారి యోగక్షేమాలను మంత్రి ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు.. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న బాధితులు తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తూ, మంత్రికి, కూటమి ప్రభుత్వానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు..

---

# శాలివాహన ఐక్యత సమితి ఆధ్వర్యంలో ఘనంగా సమావేశం

## ఐక్యత బలోపేతానికి చారిత్రక తీర్మానం - పాల్గొన్న 100 మంది సభ్యులు

చిట్వేల్, నవంబర్ 2 ఎల్లో సింగం ప్రతినిధి

రైల్వేకోడూరునియోజకవర్గంలోశాలివాహన ఐక్యత సమితి ఆధ్వర్యంలో ఆదివారం నాడు స్థానిక రైల్వేకోడూరు సమీపంలో ఒక భారీ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. దాదాపు 100 మందికి పైగా శాలివాహన సమాజ సభ్యులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

**కమిటీ సభ్యుల హర్షం:**

సమాజ అభివృద్ధి, ఐక్యత బలోపేతం లక్ష్యంగా జరిగిన ఈ సమావేశం విజయవంతం కావడం పట్ల శాలివాహన ఐక్యత సమితి కమిటీ సభ్యులు తీవ్ర హర్షం వ్యక్తం చేశారు. సమాజ ఐక్యతను చాటుతూ ఇంత పెద్ద సంఖ్యలో సభ్యులు పాల్గొనడం తమకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని వారు పేర్కొన్నారు.

**సమావేశ ఉద్దేశ్యం -తీర్మానాలు:**

సమావేశంలో శాలివాహన సమాజం ఎదుర్కొంటున్న ప్రస్తుత సామాజిక, ఆర్థిక, రాజకీయ సమస్యలపై లోతుగా చర్చించారు. సమాజంలోని యువతకు విద్య, ఉద్యోగ అవకాశాలు పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కీలకమైన చర్చ జరిగింది.సమాజంలోని పేద వర్గాలకు సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందేలా సామూహిక కృషి చేయాలని తీర్మానించారు.రాజకీయంగా తమ సమాజానికి లిసరైన ప్రాధాన్యతలి లభించేలా ఐక్య వేదికగా ముందుకు సాగాలని నిర్ణయం తీసుకున్నారు. సమాజంలోని వృత్తి నైపుణ్యాలను కాపాడేందుకు, ఆధునికీకరించేందుకు చర్యలు చేపట్టాలని తీర్మానించారు.

**భవిష్యత్ కార్యాచరణ:**

శాలివాహన ఐక్యత సమితి కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ఈ సమావేశం సమాజ భవిష్యత్తుకు ఒక బలోపేతమైన పునాది వేసిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో పర్యటించి, సమాజ సభ్యులను మరింతగా



ఏకతాటిపైకి తీసుకురావడానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో రైల్వేకోడూరు మరియు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి శాలివాహన సమాజ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతన ఉత్తేజంతో, ఐక్యత నినాదంతో ఈ సమావేశం ముగిసింది.

---

## జాతీయ క్రీడలకు పాలకొండ విద్యార్థి ఎంపిక..

సీతంపేట నవంబర్ 2(ఎల్లో సింగం)



చిత్తూరు జిల్లా పలమనేరు లో నిర్వహించిన వాలీబాల్ స్టేట్ మీటులో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గత నెల 31వ తేది నుండి నేటి వరకు జరిగిన అండర్ 19 వాలీబాల్ టోర్నీమెంట్ లో పాలకొండ నగర పంచాయతీ కస్పా వీధికి చెందిన కథనం పేపర్ ఎడిటర్ యామల ఈశ్వరరావు కుమారుడు యామల అభిషేక్ కుమార్ జాతీయ క్రీడలకు ఎంపిక అయ్యారు. ఈ వాలీబాల్ పోటీల్లో పాల్గొని సత్తా చాటి మధ్యప్రదేశ్ లో జరగనున్న వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు. గతంలో డాక్టర్ సి ఎల్ నాయుడు స్కూల్, పెద్దకాపువీధి జడ్పీ హైస్కూల్లో చదువుకుంటూ నేటి రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొని గోల్డ్ మెడలు సాధించారు. అభిషేక్ ప్రస్తుతం విశాఖపట్నం వాలీబాల్ సాయి అకాడమీ ఉంటూ శిక్షణ పొందుతున్నారు. విశాఖపట్నం ఏవిఎన్ జూనియర్ కాలేజీలో చదువుతూ వాళ్ళ తరపున వాలీబాల్ టోర్నమెంట్ పోటీల్లో పాల్గొని జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. జాతీయ పోటీలకు ఎంపిక అయిన అలాగే గోల్డ్ మెడల్ సాధించిన అభిషేక్‌ను పాలకొండ వ్యాయామ ఉపాధ్యాయులు వడమ పుష్ప నాథం, ఎస్.వెంకట రమణ, రాములు, పద్మరాజు తదితరులు ఉపాధ్యాయులు అభినందించారు. వీళ్ళతోపాటు క్రీడా అభిమానులు పట్టణ ప్రముఖులు అభినందించారు.

---

## తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సమావేశం





కుప్పం నవంబర్ 2(ఎల్లోసింగం)

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కుప్పం నియోజకవర్గం రామకుప్పం మండలం ఉనిషిగానిపల్లె,విజలాపురం, బల్ల గ్రామంలో తెలుగుదేశం పార్టీ సమన్వయ కమిటీ సమావేశాన్ని ఆదివారం నిర్వహించడం జరిగింది. రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని సూచించడం జరిగింది. వందకు వందశాతం తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కానుకగా ఇవ్వాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్త పైన ఉందని చెప్పడం జరిగింది. కుప్పం నియోజకవర్గ రైతుల బాగు కోసం హంద్రీనీవా ద్వారా ప్రతి చెరువుని నింపి నీటి కొరత లేకుండా చేసిన విషయాన్ని ప్రతి ఒక్కరు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపునివ్వడం జరిగింది.

---

## దేవరగట్టు ఎండి హళ్లి గ్రామాలకు కమ్యూనిటీ హాల్స్ మంజూరు చేయండి

హొళగుంద ఎల్లో సింగం న్యూస్

దేవరగట్టు ఎండి హళ్లి గ్రామాలకు కమ్యూనిటీ హాల్స్ ను మంజూరు చేయాలని కర్నూల్ ఎంపీ బస్తిపాటి నాగరాజు కార్యాలయం కమ్యూనిటీ హల్స్ కు నిధులు కేటాయించాలని రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణయ్య కర్నూల్ ఎంపీ బస్తిపాటి నాగరాజు హిందూపురం ఎంపీ పార్థసారథి కోరినట్లు యం.డి. హళ్లి సర్పంచ్, క్లస్టర్ :-1 ఇంచార్జ్ సుధాకర్ అన్నారు ఈ సందర్భంగా ఆదివారం వారు సానుకూలంగా స్పందిస్తూ త్వరలో నిధులు మంజూరు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు



# చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలి

**కర్నూలు బీసీ భవనానికి కోటి రూపాయలు విరాళం ప్రకటించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య గారికి కృతజ్ఞతలు:**

**వై. నాగేశ్వరరావు యాదవ్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు డీసీఎంస్ చైర్మన్**



కర్నూలు ఎల్లో సింగం

కర్నూలు నగరంలోని స్థానిక లేపాక్షి హొటల్ నందు విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య గారు, ఎంపీ బస్తిపాటి నాగరాజు గారు డిసిఎంఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్, స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ విక్రమ్, స్టేట్ డైరెక్టర్ రామకృష్ణ, నక్కల మిట్ట శ్రీనివాసులు, రాంబాబు, కుమ్మరి రామకృష్ణ, వివిధ బీస కులసంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది.

ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్య గారు, ఎంపీ బస్తిపాటి నాగరాజు, బీసీ నాయకులు మాట్లాడుతూ :- బిసి కుల సంఘాలు మరియు బీసీ సంఘాల నాయకులను కలుపుకొని జేఏసీ ఏర్పాటు చేసుకుని గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ. నారా చంద్రబాబు నాయుడు గారిని కలిసి వారి ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారిని కలిసి బీస సమస్యలను విన్నవించడానికి పెద్ద ఎత్తున కార్యచరణ ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య గారు ప్రసంగిస్తూ:- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని త్వరలో కలిసి బీసీల డిమాండ్ల సాధనకై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారిని పార్లమెంట్ లో బి.సి బిల్లు పెట్టి చట్ట సభలలో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. ఈ బిల్లు ప్రధాని మోడీ వల్లే సాద్యం అవుతుందని అన్నారు. బిసిల డిమాండ్లు బీసీల అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం బీసీలకు చరిత్రలో నిలిచిపోయే విధంగా చారిత్రాత్మకంగా నిర్ణయాలు తీసుకుంటుంది. గత ప్రభుత్వాలు జనాభా గణనలో కులగణన చేపట్టాలని ఎన్నోసార్లు విజ్ఞప్తి చేసిన పట్టించుకోలేదు. కానీ బిజెపి ప్రభుత్వం జనాభా గణనలో కులగణన చేయాలని చారిత్రాత్మకంమైన నిర్ణయం తీసుకుంది. ఇదొక చరిత్ర - ఈ ఘనత ప్రధాని నరేంద్ర మోడీకే దక్కుతుంది. ఎన్నోసార్లు వందలాది పార్లమెంటు సభ్యులను, ప్రతిపక్ష పార్టీలను కలిసి విజ్ఞప్తి చేశాము. కేంద్ర ప్రభుత్వానికి 18 డిమాండ్లు సమర్పించగా 4 డిమాండ్లను పరిష్కరించింది. 1. జాతీయ బిసి కమిషన్ కు రాజ్యాంగబద్ధమైన హొదా, 2. కేంద్ర ఓబిసి రిజర్వేషన్లను గ్రూపులుగా వర్గీకరించడానికి అంగీకరించారు. జనగణనలో కులగణన చేపట్టడానికి అంగీకరించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం వివిధ వృత్తుల వారికి 90కోట్ల సబ్సిడీ రుణాలు ఇవ్వడానికి చర్యలు తీసుకొంది. జీవోలు జారీ చేశారు. కులగణన తర్వాత బి.సి.లకు అన్ని రంగాలలో ముఖ్యంగా ఆర్థిక, రాజకీయ, సామజిక, విద్యా, ఉద్యోగ కులగణన తర్వాత బి.సి.లకు అన్ని రంగాలలో ముఖ్యంగా ఆర్థిక, రాజకీయ, సామజిక, విద్యా, ఉద్యోగరంగాలలో జనాభా ప్రకారం వాటా లభిస్తుంది. అన్ని కోణాలలో కులగణన తర్వాత సమాజంలో విప్లవాత్మక మైన మార్పు వస్తుందన్నారు. ఇది ప్రజస్వామ్యదేశం అన్ని కులాలకు, సామాజిక వర్గాలకు వారి, వారి జనాభా ప్రకారం వాటాఇవ్వాలి. అప్పుడు దేశంలో సమైక్యత, సమగ్రత, శాంతి ఉంటుంది. అందుకోసం బి.సి లకు రావలసిన వాటా కోసం మరోసారి ఉద్యమం జరగాలి. బి.సి లకు రాజ్యాంగబద్ధమైన హక్కులు- వాటా కల్పించవలసిన సమయం ఆసన్నమైనది. బీసీ

**డిమాండ్స్:-**

1. పార్లమెంటులో బి.సి బిల్లు పెట్టి చట్ట సభలలో బి.సి లకు 50 శాతం రిజవేషన్లు కల్పించాలి.
2. కేంద్రంలో బి.సి లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి. బి.సి ల అభివృద్ధికి విద్యా అభివృద్ధికి ప్రత్యేక స్కీములను రూపొందించాలి. ప్రత్యేకంగా కేంద్ర స్థాయి లో స్కాలర్ షిప్ లు, ఫీజుల రియంబర్స్మెంట్, ఉపాధి రంగంలో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి.
3. బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి. ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలి.
4. ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ మాదిరిగా బి.సి లకు సామాజిక రక్షణ, భద్రత కల్పించడానికి "బి.సియాక్టు"ను పార్లమెంట్ లో తీసుకరావాలి.
5. రాష్ట్రంలో కేంద్రంలో విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను బి.సి ల జనాభా ప్రకారం 27 శాతం నుండి 56 శాతం కుపెంచాలి
6. బీసీల తలసరి ఆదాయం 8 లక్షల ఉంది దానిని 15 లక్షలకు పెంచాలి.

# యిష్టానుసారంగా కాలువలకు రంధ్రాలు

## చోద్యం చూస్తున్న పంచాయితీ అధికారులు





శృంగవరపుకోట, ఎల్లో సింగం

స్థానిక విశాఖ రహదారిపై నీరు నిలువ ఉండకుండా ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుండి ఆర్.టి.సి. కాంప్లెక్స్ వరకూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పటిష్ఠంగా కాలువలు నిర్మించారు. అయితే ఈ కాలువలకు కొందరు హొటళ్ళ నిర్వాహకులు తమ యిష్టానుసారం రంధ్రాలు చేసారు. అంతేకాకుండా రహదారి పక్కన కాలిబాటపై మట్టి తవ్వి కాలువలు ఏర్పాటుచేసారు. ఈ రంధ్రాలు, కాలువల ద్వారా ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలు ప్రధాన కాలువలోకి చేరి మరలా కాలువలు పూడుకుపోయే పరిస్థితి తలెత్తే అవకాశముంది. లక్షల రూపాయలు వెచ్చించి కట్టిన కాలువల ప్రయోజనము నెరవేరేలా లేదని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఆంధ్రప్రదేశ్ పంచాయితీ రాజ్ చట్టం, 1994 లోని సెక్షన్ 101 ప్రకారం రహదారులపై, కాలి బాటలు పై కాలువలు తవ్వడము, కాలువలకు రంధ్రాలు చేయడం విరుద్ధమైన చర్య. సెక్షన్ 103 ప్రకారం గ్రామపంచాయితీ ఆస్తికి నష్టం కలిగించడం పై చర్యలు తీసుకోవచ్చు. జరిమానా విధించి, నష్టానికి బాధ్యులుచేతనే పునర్నిర్మింప జేయవచ్చు, పరిహారం చెల్లింపచజేయవచ్చు. కానీ పంచాయితీ అధికారులు ఇవన్నీ పట్టనట్లు చోద్యం చూస్తున్నారు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని తక్షణమే ఇటువంటి చర్యలను నిరోధించే లా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# స్లాటర్ హౌస్లు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

## విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్. దామోదర, ఐపీఎస్

విజయనగరం, ఎల్లో సింగం

విజయనగరం పట్టణంలో కంటోన్మెంట్ ప్రాంతంలో వచ్చిన సమాచారం మేరకు స్లాటర్ హౌస్లుపై విజయనగరం 1వ పట్టణ పోలీసులు దాడులు నిర్వహించి ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని 600 కిలోల మాంసం, రెండు వాహనాలు, మూడు కత్తులు సీజ్ చేసి కేసు నమోదు చేసినట్టు నవంబర్ 2న జిల్లా ఎస్పీ ఎ. ఆర్. దామోదర్ ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా జిల్లాలో ఇటువంటి స్లాటర్ హౌస్లు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో ఇటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్టు సమాచారం తెలిసినట్లయితే ప్రజలు స్థానిక పోలీసులకు గాని 100/112 కు గాని సమాచారం



అందించవలసిందిగా జిల్లా ఎస్పీ కోరారు.

# దశదిన కార్యక్రమం కి సహాయం చేసిన అమరావతి బ్రాండ్ అంబాసిడర్



ముదినేపల్లిఎల్లో సింగం న్యూస్ ప్రతినిధి::::

నిరుపేద కుటుంబంనికి దశదిన కార్యక్రమం కి సహాయం చేసిన అమరావతి బ్రాండ్ అంబాసిడర్ ముదినేపల్లి మండలం పెద్దపాలపర్రు గ్రామంలో వడ్రంగి చేతి కుల వృత్తి చేసుకుంటూ జీవిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన మురుముళ్ల ప్రభాకరరావు తల్లి సీతారత్నం గత కొంత కాలంగా అనారొగ్యంతొ మంచం పై వుండి గత నెలా 31వ తారీకున మరణించిన వార్త తెలిసి దశ దిన కార్యక్రమం కోసం మురుముళ్ల ప్రభాకరరావు ఇంటికి వెళ్లి తమవంతుగా డాక్టర్ మనోజ్ పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి మాన వత్వాన్ని చాటుకున్నారు. ప్రభాకరరావు వారి కుటుంబ సభ్యులు అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి,వారి తండ్రి డాక్టర్ మనోజ్ తో, మురుముళ్ల ప్రభాకరరావు చేతి వృత్తి ఐన వడ్రంగి పనులు లేక ఇబ్బందులతొ కాలం వెళ్ల బుచ్చుతున్నామని,తన తల్లి తండ్రులు నేర్పించిన కులావృత్తిని చేస్తూ జీవిస్తున్నామని, మాపై దయతో చిరంజీవి అంబుల వైష్ణవి,డాక్టర్ మనోజ్ లుని భగవంతుడు చల్లగా చూడాలని,నాతల్లి దశ దిన కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించినందుకు కృతజ్ఞతా భావంగా ధన్యవాదాలు తెలియచేసారు



పలాసలో జరిగిన దుర్ఘటనకు చింతిస్తు చనిపోయిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తు సంతాపం వ్యక్తం చేసిన కూటమి నాయకులతో పాల్గొని మరియు కీ"శే"శ్రీ ఎర్రన్నాయుడు గారి వర్ధంతి వేడుకల్లో నివాళ్ళు అర్పించిన తెలుగుదేశం కుటుంబ సభ్యులతో శ్రీకాకుళంజిల్లా పార్లమెంటరీ తెలుగుమహిళా ప్రధానకార్యదర్శి మరియు కౌన్సిలర్ ఆశి.లీలారాణి.

# గణిత టాలెంట్ టెస్ట్ కు వివిధ స్కూల్ నుండి 125 మంది విద్యార్థులు హాజరు






రాజాం.వంగర ఎల్లోసింగం

సిక్కోలు గణిత ఉపాధ్యా య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అరసాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి గణిత టాలెంట్ టెస్టు నిర్వహించారు. దీనిలో మండలం లోని వివిధ పాఠశాలలకు నుండి 125 మంది విద్యార్థులు ఈటాలెంట్ టెస్ట్ లొపాల్గొన్నారు. వీరిలో 10వ తరగతి విభాగంలో అరసాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న యల్.లోకేశ్వరి ప్రథమ స్థానంలోను, ద్వితీయ స్థానంలో కె. ధరణి ద్వితీయ స్థానంలోను, యం.హర్షవర్ధన్ తృతీయ స్థానంలోను, బి.గగన్ ఎమ్మెస్సార్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో చదువుతున్న ఎం విల్లేశ్వరి4వ స్థానంలోను, వంగర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ది సంజయ్ 5వ స్థానంలోను, 6వ స్థానంలోను నిలిచారు. పరీక్షలోజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ది సంజయ్ 5వ స్థానంలోను, 6వ స్థానంలోను నిలిచారు. పరీక్షలో 8వ, 9వ, 10 వ తరగతులలో మొదటి 7 స్థానాల్లో నిలిచిన విద్యార్థులు జిల్లా స్థాయి పరీక్ష ఈనెల చివరి వారంలో నిర్వహిస్తారు.9 వతరగతి విభాగంలో భాగేంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జి. భార్గ నాయుడు ప్రథమ స్థానంలోను, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరువాడ M తేజేశ్వరరావు ద్వితీయ స్థానంలోను, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భాగేం పేట B శివ తృతీయ స్థానంలోను, భాగేంపేటజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల N ఉమామహేశ్వరి 4వ స్థానంలోను ఎమ్మెస్సార్ పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,పి. మేఘన 5వ స్థానంలోను భాగేంపేటజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, యస్. లక్ష్మి 6వ స్థానంలోను, సంగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టి సాయి కృష్ణ ఏడో స్థానంలోనూ నిలిచారు. వివిధ స్థానాల్లో నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు జిల్లా స్థాయిలో ఈనెల ఆఖరి 23 లేదా 30వ తేదీ లోపరీక్షలు bనిర్వహిస్తారని సిక్కోలు గణిత సంఘం పరీక్ష నిర్వాహకులు తెలిపారు. ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహణలో బి గోవిందరావు మాథ్స్ అరసాడ సి.హెచ్ కోటేశ్వరరావు మ్యాథ్స్ అరసాడ వై. సురేష్ మ్యాథ్స్ వంగర హిమబిందు మ్యాథ్స్ ఎం ఎస్ ఆర్ పురం. ఈ పరీక్ష లో వివిధ స్కూల్ నుండి విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.

## లో వోల్టేజ్ సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్



రాజాం ఎల్లో సింగం

రాజులగుమ్మడ గ్రామంలో వోల్టేజ్ సమస్యను మాజీ మంత్రి వర్యులు రాజాం నియోజకవర్గ ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ దృష్టికి రాజుల గుమ్మడనాయకులు తీసుకొని వెళ్లిన వెంటనే ఎమ్మెల్యే స్పందించి సంబంధిత అధికారులకు ఆ సమస్యను తీర్చమని ఆదేశాలు జారీ చేశారు. వెంటనే ఎలక్ట్రికల్ సిబ్బంది నూతన ట్రాన్స్ఫారం ను రాజుల గుమడ గ్రామం ఏర్పాటు చేశారు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడంతో గ్రామంలో . లో ఓల్టేజ్ సమస్య తీరింది అని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ మాజీ మంత్రి వర్యులు రాజాం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ కోండ్రు మురళీమోహన్ గారికి గ్రామ ప్రజలుధన్యవాదములు తెలియజేశారు.

## చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య అధ్యక్షతన నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం





చీరాల ఎల్లో సింగం

ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ మొంథా తుఫాన్ చీరాల నియోజకవర్గంలో తక్షణం స్పందిస్తూ సహాయ చర్యలు చేపట్టి నష్టాన్ని తగ్గించటంతో పాటు ప్రజలకు అండగా ఉండి భరోసా ఇచ్చినందుకు. సీఎం గారి చేతుల మీదుగా అవార్డు అందుకోవటం జరిగింది. ఈ అవార్డుకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహాయపడిన అన్ని డిపార్ట్మెంట్లకు, నియోజకవర్గ కేడర్ కు, ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం కేడర్ తో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో గ్రామాల్లో పట్టణాల్లో జరిగిన నష్టాన్ని సంబంధించిన పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో %ూవీజ% చైర్మన్ కౌతరపు జనార్ధన్ గారు మున్సిపల్ చైర్మన్ మించాలా సాంబశివరావు గారు, కాళహస్తి బోర్డు మెంబర్ రజనీ గారు, చీరాల వేటపాలెం మండల అధ్యక్షులు గ్రామ పార్టీ అధ్యక్షులు, పిఏసిఎస్ చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ హోదాలో ఉన్న నాయకులు, తెలుగుదేశం పార్టీ క్యాడర్ మరియు తదితరులు పాల్గొన్నారు

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

### ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ



సీతంపేట నవంబర్ 2 (ఎల్లోసింగం)

పాలకొండ నియోజకవర్గంలో మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ చేతుల మీదుగా అందజేశారు. ఆదివారం పాలకొండ మండలం అంపిలి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చింత దుర్గారావు కి రూ, 1,38,427 రూపాయలు మరియు ఆర్ బి ఆర్ పేట గ్రామానికి చెందిన తాడేల గోవిందరావు కి రూ,46,084 రూపాయలు విలువ గల చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ%ౌ% ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు సీఎం చంద్రబాబు నాయుడు పెద్దపీట వేస్తున్నారని, రాష్ట్రంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారు భయపడవద్దని ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం అందిస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


## కసాయి వారి పై రౌడీ షీట్లు ఓపెన్ చేయాలి




విజయనగరం, ఎల్లో సింగం

విజయనగరం పట్టణం కంటోన్మెంట్ లో మసీదు చుట్టు పక్కల ఉన్న ఆవు మాంసం చంపి అమ్మే కబేళాలను నిర్వహిస్తున్న వారిపై రౌడీ షీట్లు ఓపెన్ చేయాలి అని ఆంధ్రప్రదేశ్ గో సంరక్షణ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు "జీవ బంధు" లోగిశ రామకృష్ణ డిమాండ్ చేశారు. తేదీ : 02-11-2025 మధ్యాహ్నం 12 గంటలకు జిల్లా గో సంరక్షణ కార్యాలయం లో జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో లోగిశ రామక్రిష్ణ మాట్లాడుతూ విజయనగరం జిల్లా లో అక్రమ మాంసం దుకాణాలకు ఆవు మాంసం విజయనగరం కంటోన్మెంట్ లో మసీదు చుట్టు పక్కల ఉన్న అక్రమ ఆవులు చంపే కబేళాలల నుండి మాంసం సరఫరా జరుగుతుంది అని ఈ అక్రమ మాంసం వ్యాపారులపై రౌడీ షీట్లు, సస్పెక్టెడ్ షీట్లు ఓపెన్ చేయాలి అని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. చిన్న చిన్న నేరాలు చేసే వారి పై షీట్లు ఓపెన్ చేసే అధికారులు ప్రతి రోజు వందలాది ఆవులను నరికి చంపుతున్న కనీసం అటు వైపు కన్నెత్తి చూడకపోవడం దారుణం అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మున్సిపల్ రెవెన్యూ రవాణా , పోలీసులు శాఖల నుండి ప్రతి రోజు మసీదు వద్ద నిఘా పెట్టి ఈ అక్రమ గో వధలను గో మాంసం రవాణాలను అడ్డుకోవాలని కోరుతున్నాం అన్నారు. త్వరలో జిల్లా ఇంచార్జ్ మంత్రి ,హోమ్ మంత్రి అనిత ని కలిసి ఫిర్యాదు చేస్తాం అన్నారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర గో సంరక్షణ సమాఖ్య రాష్ట్ర కార్యదర్శులు కేదారి శెట్టి సత్యనారాయణ, ఘండి కోట శాంతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నీలాపు దేవి, జిల్లా కమిటీ సభ్యులు భీమపల్లి సంధ్యారాణి, ఎమ్ వి మాధవి లత, జలగడుగుల మల్లిక, అంతరపల్లి మందాకిని, ఎస్ సి మానవ హక్కుల సంఘం నాయకురాలు తాలాడ పైడిరాజు, తదితరులు పాల్గొన్నారు.

## సి ఎం ఆర్ ఎఫ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



వేలేరుపాడు ఎల్లో సింగం

రుద్రంకోట గ్రామానికి చెందిన దుద్దుకూరి రామచంద్రరావు అనే వ్యక్తి కి అనారోగ్య రీత్యా హాస్పిటలు ఖర్చులు నిమిత్తం పోలవరం నియోజకవర్గం శాసన సభ్యులు చిర్రి బాలరాజు ఆయన కుటుంబ సభ్యులకు 402007/- (నాలుగు లక్షల రెండు వేల ఏడు రూపాయలు)చెక్కును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత పేదల కొరకు సీఎం రిలీఫ్ ఫండ్ ను ఇప్పటి వరకు నియోజక వర్గంలో 200 మందికి పైగా సుమారు 6 కోట్లు వరకు చెక్కులు లబ్ధిదారులకు ఇవ్వడం జరిగింది అని అన్నారు. సీఎం ఆర్ యాఫ్ చెక్కు అందిన తర్వాత దుద్దుకూరి రామచంద్రరావు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# స్వచ్ఛంద సంస్థలు ప్రజా ఉద్యమాలకి సిద్ధం కావాలి.భీశెట్టి

## ఘనంగా భీశెట్టి అభినందన సభ!!

విజయనగరం, ఎల్లో సింగం

విజయనగరం జిల్లాలో ప్రజా సమస్యలపై జిల్లా లోని స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ప్రజా ఉద్యమాలకు శ్రీకారం చుట్టాలని ఆంధ్రప్రదేశ్ లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు ఆదివారం స్థానిక యూత్ హాస్టల్లో జిల్లా లోని స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు భీశెట్టి బాబ్జి మరోసారి ఆంధ్రప్రదేశ్ లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నిక కాబడిన సందర్భాన్ని పురస్కరించుకుని నిర్వహించిన అభినందన కార్యక్రమంలో భీశెట్టి దంపతులను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా, ఆరోగ్యం, ఉపాధి,వ్యవసాయ ,పారిశ్రామిక రంగంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నా అనుకున్న ఫలితాలు రావడం లేదని, గ్రామీణ, మండల స్థాయిలో ప్రభుత్వ పథకాలు అమలు లో జరుగుతున్న లోపాలను





బయటికి తెచ్చి ప్రజలకి న్యాయం జరిగేలా చూడాలని కోరారు, ప్రభుత్వం తాను చెయ్యవలసిన పనులనుండి తప్పించుకుంటే ఆ పనులు చేయడానికి స్వచ్ఛంద సంస్థలు ఉండకూడదని ప్రజా చైతన్యాన్నికి నిరంతరం కృషి చేయాలన్నారు ముఖ్యంగా ఎన్నికల వ్యవస్థ అత్యంత దారుణమైన స్థితిలో ఉందని, కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని దేశంలో, రాష్ట్రంలో రాజకీయ పార్టీలు లేవని ప్రవేటు రాష్ట్రంలో రాజకీయ పార్టీలు లేవని ప్రవేటు లిమిటెడ్ కంపెనీలు మాత్రమే ఉన్నాయని భీశెట్టి ఎద్దేవాచేశారు, యువజన, మహిళా సంఘాలు ప్రతి నియోజకవర్గంకి ఒక అజెండా తయారు చెయ్యాలని,ప్రజలకు అవసరమైన సమస్య పై అలుపెరుగని ఉద్యమం చెయ్యాలని కోరారు ఈ సమావేశంలో కన్స్యూమర్ ఫోరమ్ మాజీ న్యాయమూర్తి పెంటపాటి రుక్మిణి, లోక్ సత్తా మహిళా నేత ఇనగంటి అనతలక్ష్మి, సమన్విత ఏజెన్సీ అధినేత జి. నాగిరెడ్డి, విశ్రాంతి చీఫ్ బ్యాంకింగ్ అధికారి పిడకల ప్రభాకరరావు, ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు మరిసర్ల కృష్ణమూర్తి నాయుడు, దవడ కొండబాబు,మీనా, ఇప్పలవలస గోపాలరావు,డాక్టర్ఎన్.ఎల్.రావు,సుగుణేశ్వరి,గెద్ద చిరంజీవి, సర్పంచ్ బోని కృష్ణ,బంటు అర్జున్, మాన్యాల శ్రీనివాస్, పాండ్రంకి సంతోష్,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మా ప్రాణాలు పోతే కానీ స్పందించరా : జిందాల్ నిర్వాసితులు

**-18 ఏళ్ల క్రితం కంపెనీ వస్తుంది ,అభివృద్ధి చేస్తుంది అని మా భూములు వదులుకుని రోడ్డున పడ్డాం, నేడు అదే భూములు కోసం మా ప్రాణాలు అయినా వదులుతాం : నిర్వాసిత మహిళలు**

**-135 వ రోజుకి చేరిన జిందాల్ నిర్వాసితుల నిరసనలు, నిరాహార దీక్షలు**

శృంగవరపుకోట, ఎల్లో సింగం

స్థానిక బొడ్డవర లో జిందాల్ నిర్వాసితుల నిరసన కార్యక్రమం 135 వ రోజుకి చేరింది.సర్వం కోల్పోయి రోడ్డు న పడి ప్రభుత్వానికి ప్రజా ప్రతినిధుల కి తమ సమస్యల గురించి ఎన్ని సార్లు విన్నవించినా స్పందించక పోవడం చాలా దురదృష్టకరం అని మండిపడ్డారు. మొంతా తుఫాను లో భాదితులను పరామర్శించడానికి వెళ్ళారు,కాశిబుగ్గ లో జరిగిన దురదృష్ట కర సంఘటన లో భాదితులను పరామర్శించడానికి వెళ్ళారు.రాష్ట్రం లో ఎక్కడ ఏ సమస్య వచ్చినా ప్రజాప్రతినిధులు వెళ్తున్నారు. మరి సర్వం కోల్పోయి రోడ్డు న పడి నిరాహార దీక్షలు చేస్తున్న మమ్మల్ని పట్టించుకోకపోవడం దురదృష్టం అంటూ ఆవేదన వ్యక్తం చేసారు. తమ కి జరిగిన అన్యాయం కళ్ళు ఎదుట కనపడినా, ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు,అధికారులు పట్టించుకోకపోవడం తో 18 ఏళ్ల క్రితం తాము కంపెనీ ను నమ్మి, ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని భూములు ఇవ్వడమే నా తాము చేసిన పాపం అని మండిపడ్డారు.మా ప్రాణాలు పోతే కానీ పట్టించుకోరా అని నిలదీశారు.ఈ సందర్భంగా నిర్వాసితులు మాట్లాడుతూ తమకి %=ఢ=% ప్యాకేజి లో ఇల్లు కోల్పోయినా ,భూమి కోల్పోయినా ఉద్యోగం,ఉద్యోగం వద్దు అనుకుంటే వన్ టైం గ్రాంట్ కింద మూడు లక్ష లు ,ఇల్లు



కోల్పోయిన ప్రతీ ఒక్కరికి 10 సెంట్ల లో అన్ని వసతుల తో కూడిన ఇల్లు,మరియు పక్కా రోడ్లు,ఎలక్ట్రిసిటీ,కమ్యూనిటీ సెంటర్ మొదలు సౌకర్యాల తో కూడిన %=ఢ=% కాలని,ట్రాన్స్పోర్ట్ కాస్ట్ ,కాటిల్ షెడ్,కనీస వేతనాలు మొదలుగునవి ఇస్తాం అని పొందుపరిచి ఇవ్వకుండా ఘోరంగా మోసం చేసారు అని మండిపడ్డారు. కంపెనీ లో వాటాలు ఇస్తాం అని నమ్మబలికి కంపెనీ మోసం చేసింది అని అన్నారు.ఇంత అన్యాయం కళ్ళు ఎదుట కనిపిస్తున్నా ఎవరికి పట్టనట్లు ఉండటం చాలా సిగ్గుచేటు, అన్యాయం అని మండిపడ్డారు. ప్రభుత్వం, అధికారులు ప్రజల కోసం కాదా? కేవలం తమ ప్రయోజనాల కోసమేనా అని నిలదీశారు.తమ భూములు తమకి ఇచ్చే వరకూ నిరాహార దీక్ష లు కొనసాగుతాయని, మా ప్రాణాలు పోతే కానీ పట్టించుకోరా అంటూ ఆవేదన వ్యక్తం చేసారు.తమ ప్రాణాలు పోయినా భూములు వదిలేది లేదని తేల్చి చెప్పారు. 18 ఏళ్ల క్రితం కంపెనీ వస్తుంది ,అభివృద్ధి చేస్తుంది అని మా భూములు వదులుకుని రోడ్డున పడ్డాం, నేడు అదే భూములు కోసం మా ప్రాణాలు అయినా వదులుతాం అని నిర్వాసిత మహిళలు స్పష్టం చేశారు.

# సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ పై అవగాహన ర్యాలీ

రాయచోటి నవంబర్ 2, (ఎల్లో సింగం ప్రతినిధి)

ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల రాయచోటి లో ఎన్,ఎస్,ఎస్ యూనిట్ 1 ప్రత్యేక శిబిరం ఎం,పీ,యూ,పీ ఉర్దూ స్కూల్ నందు నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ గురించి ప్రజలలో అవగాహన కార్యక్రమం ఎన్,ఎస్,ఎస్ వారునిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్,ఎస్,ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి.జ్యోతి మాట్లాడుతూ జీఎస్టీ 2.0 మార్పుల వల్ల వినియోగదారులకు ఉండే నేర




ద్రవ్య లాభాలను ప్రజల్లోకి తీసుకురావడానికి ఈ అవగాహన కార్యక్రమం ఉద్దేశ్యం అని.ప్రత్యేక రంగాలపై జీఎస్టీ-స్వల్ప స్లాబ్‌లు,స్వచ్ఛమైన వస్తువుల పై ప్రయోజనాలు ఇటువంటి విషయాలను వివరణాత్మకంగా ప్రజలకు తెలియజేశాం అని.ప్రభుత్వ విధానాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేయడంతో భవిష్యత్‌లో వినియోగదారుల అవగాహన పెరుగుతుంది అని తెలిపారు,ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి.వెంకటరమణ అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు,

# నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్న దగ్గు మల్లి రాణి



బాపట్ల ఎల్లో సింగం

బాపట్ల పార్లమెంట్ అధికారినిదగ్గు మల్లి రాణి బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బడుగు కృష్ణ నవంబర్ 2 (అఖండ భూమి న్యూస్) : కేంద్రంలో తుఫాన్ ప్రభావిత ప్రాంత ప్రజలకు కూటమి ప్రభుత్వం ఉచితంగా నిత్యవసర సరుకులను బాపట్ల పార్లమెంట్ అధికారిని కార్యదర్శిదగ్గు మల్లి రాణిచేతుల మీదగా ఆదివారం బాపట్ల దగ్గు మల్లి వారి పాలెం 30 వ వార్డు లోని రేషన్ దుకాణం 23లోబాధిత కుటుంబాలకు దగ్గరుండి అమె పంపిణీ చేశారు 25 కేజీల బియ్యం పామాయిల్ ప్యాకెట్ కేజీ పంచదార కేజీ బంగాళదుంప బాధితులకు అందజేశారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వంలో చెరువులకు జలకళ జల హారతి ఇచ్చి ప్రత్యేక పూజలో పాల్గొన్న మేడా

నందలూరు నవంబర్ 2,(ఎల్లో సింగం ప్రతినిధి)

కూటమి ప్రభుత్వంలో చెరువులకు జలకళ లభించిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్ రెడ్డి అన్నారు.నందలూరు మండలంలోని ఎర్రచెరువుపల్లి చెరువు అలుగు పొంగడంతో నీటి సంఘం ఉపాధ్యక్షులు సాతపల్లి పిచ్చిరెడ్డి, ఆధ్వర్యంలో అలుగు వద్ద మేడా విజయ శేఖర్ రెడ్డి పూజలు నిర్వహించి జల హారతి ఇచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాకతో చెరువులకు జలకళ ఉట్టిపడుతుందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎక్కడ కూడా త్రాగు సాగునీటికి ఇబ్బందులు లేకుండా వేల కోట్లు రూపాయలు ఖర్చు చేసి చెరువులకు సాగునీరు అందించాలన్న సంకల్పం నేడు రాష్ట్రవ్యాప్తంగా నెరవేరింది అన్నారు.రైతుల సంక్షేమమే ధ్యేయంగా చెరువులకు నీరుమళ్లిచ్చి వారు పంటలు వేసుకునే విధంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.ఐదేళ్లలో చెరువుల అభివృద్ధికి వైకాపా ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదన్నారు.చెరువులు నిండడం ద్వారా అటు సాగునీరు త్రాగునీటికి ఇబ్బందులు ఉండవన్నారు.భూగర్భ జలాలు పెరగడంతో పొలాలన్నీ పచ్చని పైర్లుగా నిండిపోతాయని ఇది కూటమి



ప్రభుత్వం యొక్క ఆకాంక్షగా ఆయన అభివర్ణించారు,ఈ కార్యక్రమంలో సాతపల్లి సాయి నర్సారెడ్డి, బైన బోయిన వేణు యాదవ్, నాగ రెడ్డప్ప రెడ్డి, సానం రెడ్డి మహేశ్వర్ రెడ్డి,సాతపల్లి వెంకటసుబ్బారెడ్డి, మరియు మహిళలు గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

### ప్రెస్ మీట్ పెడితే..

# మహిళలపై కేసులు పెట్టించిన చరిత్ర మీది

**-ఏరోజైనా అనంతపురం సమస్యల మీద అసెంబ్లీలో మాట్లాడారా**

**-అనంత వెంకట్రామిరెడ్డిపై వీరశైవ లింగాయత్ కార్పోరేషన్ చైర్మన్ స్వప్న ఆగ్రహం**

**-కూటమి ప్రభుత్వం, ఎమ్మెల్యే దగ్గుపాటిపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోండి**

**-లేకుంటే మీకు ప్రజలే బుద్ధి చెబుతారన్న స్వప్న**




అనంతపురం ఎల్లో సింగం

వైసిపి హయాంలో తెలుగుదేశం పార్టీ మహిళా నేతలు ప్రెస్ మీట్ పెడితే.. అక్రమంగా కేసులు పెట్టించి, జైలుకు పంపాలని చూసిన చరిత్ర మీది అని వైసిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి పై వీరశైవ లింగాయత కార్పొరేషన్ చైర్మన్ తుల్జాపూర్ స్వప్న ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఆమె మహిళా నేతలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. కూటమి ప్రభుత్వంతో పాటు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పై విమర్శలు చేసే అర్హత మీకుందా అనే నిలదీశారు.
16 నెలల్లోనే అభివృద్ధి అంటే ఏంటో అనంతపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యే దగ్గుపాటి చేసి చూపిస్తున్నారన్నారు. మొట్టమొదటి అసెంబ్లీ సమావేశాల్లోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, డంపింగ్ యార్డులపై ప్రస్తావించారని గుర్తు చేశారు. మీరు ఏ రోజైనా ఇలా మాట్లాడారా అని నిలదీశారు. 2014లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కియా మోటార్స్ తీసుకొచ్చామని, రైతులకు డ్రిప్ ఇరిగేషన్ కింద లక్షల ఎకరాలకు సబ్సిడీ ఇచ్చారన్నారు. రైతుల గురించి మాట్లాడుతున్న మీరు 2019లో ఎందుకు డ్రిప్ పై సబ్సిడీ ఎత్తివేశారో సమాధానం చెప్పాలన్నారు. అనంతపురం జిల్లాని హార్టికల్చర్ హబ్ గా చేసిన ఘనత, కరువు సీమకు హంద్రీనీవా నీరు అందించిన ఘనత కూడా ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు. తుఫాన్లు, వరదలు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు ఏ విధంగా స్పందిస్తున్నారో అందరు చూస్తున్నారన్నారు. మొంథా తుఫాన్ వచ్చిన సమయంలో 76 ఏళ్ల వయసులో కూడా ఆయన నిద్రపోకుండా అహర్నిశలు శ్రమించి.. ఎలాంటి ప్రాణాల నష్టం లేకుండా చేశారన్నారు. అనంతపురం నగరంలో 2022లో భారీ వర్షానికి చాలా కాలనీలు నీట మునిగితే మీరు ఏం సాయం చేశారని నిలదీశారు. ఆరోజు మహిళా నేతలుగా మేము బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించడమే కాకుండా ఆహారం, నిత్యవసరాలు అందించామన్నారు. రేషన్ బియ్యం, కల్తీ మద్యం భూదందాలకు పేటెంట్ మీరేనని విమర్శలు చేశారు. మీ హయాంలో కల్తీ మద్యం తాగి ఎంతో మంది చనిపోయారన్న సంగతి మర్చిపోయారా అంటూ నిలదీశారు. జే బ్రాండ్లను తీసుకొచ్చి ఎంతోమంది చావుకు కారణమయ్యారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని రకాల బ్రాండ్లను అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. కల్తీ మద్యంతో సంబంధాలు ఉన్న జోగి రమేష్ ఇవాళ అరెస్ట్ అయ్యారన్నారు. అనంతపురం నగరంలో జరుగుతున్న అరాచకాల గురించి తాము ప్రెస్ మీట్ పెట్టాలని చూస్తే డీఎస్పీని అక్కడికి పంపించి కేసులు పెట్టించారన్నారు. మా ఆస్తులను దెబ్బతీయాలని చూసారన్నారు. మీ హయాంలో చట్టాలు చుట్టాలుగా పని చేశాయన్నారు. 75 ఏళ్ల వయసులో ముఖ్యమంత్రి చంద్రబాబు దేశ విదేశాలు తిరుగుతూ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. ఐటి శాఖ మంత్రిగా నారా లోకేష్ రాష్ట్రం కోసం ఎంతో శ్రమిస్తున్నారన్నారు. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గురించి మాట్లాడే మీరు టిడ్కో ఇళ్లు మా హయాంలో 70 శాతం పూర్తయితే మిగిలిన 30 శాతాన్ని మీరు ఎందుకు పూర్తి చేయలేకపోయారన్నారు. జగనన్న లేఔట్లలో ఒక్కరికైనా ఇల్లు కట్టించి ఇచ్చారా అని నిలదీశారు. మీలాగా రెండు నాలుకులు, మూడు నాలుకులు మాకు ఉండవని.. ఇప్పటికైనా అవాక్కులు, చవాక్కులు మానుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వంపై, ఎమ్మెల్యే దగ్గుపాటిపై మీరు చేసిన వ్యాఖ్యలను వెనుక్కు తీసుకోవాలని, లేనిపక్షంలో తెలుగుదేశం పార్టీతో పాటు ప్రజలే మీకు బుద్ధి చెబుతారని తుల్జాపూర్ స్వప్న హెచ్చరించారు. ఈ సమావేశంలో అనంతపురం పార్లమెంట్ ప్రచార కార్యదర్శి కంఠదేవి, పార్లమెంట్ కార్యదర్శి మహేశ్వరి, నాలుగవ డివిజన్ యూనిట్ ఇంచార్జ్ కల్పన, 51 డివిజన్ బూత్ ఇంచార్జ్ పద్మావతి, గీత తెలుగు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## అరుణాచల గ్యారేజ్ సర్వీసెస్ ప్రారంభోత్సవం

అనంతపురం ఎల్లో సింగం

అనంతపురంలో నగరంలో నూతనంగా ఏర్పాటు చేసిన అరుణాచల గ్యారేజ్ సర్వీసెస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు పాల్గొన్నారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి మరియు ఉరవకొండ శాసనసభ్యులు శ్రీ పయ్యావుల కేశవ్ గారు, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు ముఖ్య అతిథిలుగా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. మంత్రి పయ్యావుల కేశవ్ గారితో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు రిబ్బన్ కట్ చేసి గ్యారేజ్ సర్వీసెస్‌ను ప్రారంభించారు.



# పెద్దవుటపల్లిలో స్వచ్ఛతకు విఘాతం

### రోడ్డు పక్కన కుళ్లిపోతున్న చెత్త కుప్పలు...



గన్నవరం, ఎల్లో సింగం

గన్నవరం మండలం, పెద్దవుటపల్లి గ్రామం నుంచి తెంపెల్లి రైల్వే స్టేషన్‌కు వెళ్లే ప్రధాన మార్గంలో ఇప్పుడు పచ్చదనం స్థానంలో చెత్త కుప్పలు, దుర్వాసన రాజ్యమేలుతున్నాయి. ఊరిలోని వ్యర్థాలన్నింటినీ తీసుకొచ్చి రోడ్డు పక్కనే వేయడం వల్ల ఆ దారి నరకప్రాయంగా మారిందని, నిత్యం రాకపోకలు సాగించే ప్రజలు, ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ?చెత్త దిబ్బగా మారిన రహదారి ?పెద్దవుటపల్లి గ్రామం నుంచి తెంపెల్లి రైల్వే స్టేషన్‌కు వెళ్లేందుకు ఇదే ప్రధాన మార్గం. నిత్యం పదుల సంఖ్యలో ప్రజలు రైళ్లు ఎక్కడానికి, దిగడానికి ఈ రోడ్డు గుండానే ప్రయాణిస్తుంటారు. అయితే, కొద్ది రోజులుగా ఈ రోడ్డు పక్కనే చెత్తను అడ్డదిడ్డంగా పడేస్తున్నారు. ముఖ్యంగా కుళ్లిపోయిన కూరగాయలు, పండ్లు, ఆహార వ్యర్థాలు ఇక్కడ పేరుకుపోవడంతో, కొన్ని వందల మీటర్ల మేర భయంకరమైన దుర్వాసన వ్యాపిస్తోంది.పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యంపై స్థానిక ప్రజలు పలుమార్లు పెద్దవుటపల్లి గ్రామ పంచాయతీ సిబ్బంది దృష్టికి తీసుకువెళ్లారు. అయినా అధికారులు పట్టించుకోకపోగా, ఫిర్యాదుల అనంతరం కూడా ఊర్లోని చెత్తనంతా తీసుకొచ్చి ఇక్కడే పడేస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. “రోజుకు రెండుసార్లు ఈ దారిలోనే నడవాలి. కుళ్లిపోయిన చెత్త వాసన భరించలేక ముక్కులు మూసుకుని వెళ్లాల్సి వస్తోంది. పంచాయతీ సిబ్బంది ఎన్నిసార్లు చెప్పినా వినడం లేదు. మా ఆరోగ్యం గురించి కూడా వారికి బాధ్యత లేదా? ఇదేనా ‘స్వచ్ఛ భారత్’?” అని పేరు చెప్పడానికి ఇష్టపడని స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ప్రమాదకరంగా మారుతున్న వాతావరణం: ?దుర్వాసనతో పాటు ఈ చెత్త కారణంగా దోమలు, ఈగలు పెరిగిపోయి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పర్యావరణంతో పాటు ప్రజారోగ్యానికి హాని కలిగించే ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాల్సిన అవసరం ఉంది.ప్రభుత్వానికి విజ్ఞప్తి: ?ఈ పర్యావరణ, ఆరోగ్య సమస్య తీవ్రత దృష్ట్యా, జిల్లా ఉన్నతాధికారులు, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి, పెద్దవుటపల్లి గ్రామ పంచాయతీని అప్రమత్తం చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. చెత్తను శాస్త్రీయంగా తరలించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా డంపింగ్ యార్డును ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## ఉదారత చాటిన కోటేశ్వర బాబు

### షికారీలకు దుప్పట్లు పంపిణీ



శ్రీకాళహస్తి (ఎల్లో సింగం)

అసలే వర్షాకాలం. అందులోనూ చలి తీవ్రత అధికంగా ఉంది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఆంధ్రశ్రీ అవార్డు గ్రహీత, ఎపీడబ్ల్యుజె రాష్ట్ర కౌన్సిల్ మెంబర్, ప్రముఖ సంఘ సేవకులు డాక్టర్ కోటేశ్వరబాబు మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. శ్రీకాళహస్తి మండలం ఎంపేడు పంచాయతీ పరిధిలోని ఈశ్వరయ్య కాలనీలో షికారులకు ఆదివారం దుప్పట్లు పంపిణీ చేశారు. అలాగే ఈ కాలనీలోని పిల్లలకు బిస్కెట్ ప్యాకెట్లను అందించారు. ఈ సందర్భంగా కోటేశ్వర బాబు మాట్లాడుతూ తనకున్న దాంట్లో కొంత సేవా కార్యక్రమాలకు వినియోగిస్తున్నట్లు తెలిపారు. అన్ని సమస్యలను అనుభవించిన నాకు పేదల కష్టాలు తెలుసునని చెప్పారు. అందుకే పేదల సంక్షేమాన్ని తనకున్న దాంట్లో కొంత సేవా కార్యక్రమాలకు వినియోగిస్తున్నట్లు తెలిపారు. అన్ని సమస్యలను అనుభవించిన నాకు పేదల కష్టాలు తెలుసునని చెప్పారు. అందుకే పేదల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు.

శ్రీకాళహస్తీశ్వరుని ఆశీస్సులతో మరింతగా సేవ చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకరయ్య, మస్తాన్, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరు సుబ్బరాయునిలో కార్తీక మాస ఆదివారం రోజున ప్రత్యేక పూజలు..!

**- దాతలు సహకారంతో భక్తులకు ప్రసాదం పంపిణీ.**

**- కార్తీక మాస పౌర్ణమి 5న సంతానం లేనివారికి ఒడి బియ్యం కార్యక్రమం.**

**- ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.**

నంద్యాల జిల్లా, (ఎల్లో సింగం ప్రతినిధి)
పాణ్యం మండలంలోని కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఆలయ ఈవో యం.రామక్రిష్ణ ఆధ్వర్యంలో కార్తీక మాస ఆదివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి, నాగలింగేశ్వర స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల సురేష్ శర్మ, కంపమల్ల నారాయణ శర్మ ఆధ్వర్యంలో తెల్లవారుజామున బ్రహ్మ ముహూర్తంలో స్వామివారికి గందం అభిషేక పూజలు, మహా రుద్రాభిషేకం, అర్చన కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి కాయకర్పూరం సమర్పించి తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మరియు ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. విచ్చేసిన భక్తాదులందరూ విశేషంగా స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ సర్వ మంగళకర మాసమైన



కార్తీక మాసమును పురస్కరించుకుని కొత్తూరు సుబ్బరాయునిలో ఉదయం నుంచి భక్తులు మరియు అయ్యప్ప, శివ స్వాములు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విచ్చేసిన వేలాదిమంది స్వామివారి భక్తులకు దాతల సహకారంతో ప్రసాదం పంపిణీ చేయడం జరిగింది.



శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి క్షేత్రంలో కార్తీక మాస పౌర్ణమి సందర్భంగా నవంబర్ 5 బుధవారం రోజున సంతానం లేనటువంటి వాళ్లకి ఒడి బియ్యం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. గత ఏడు సంవత్సరాలుగా ఆలయ అర్చకులు కంపమల్ల నాగ పుల్లయ్య శర్మ, కంపమల్ల వీరయ్యశర్మ మరియు కంపమల్ల కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఈ ఒడిబియ్యం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఒడి బియ్యం పోయించుకోనే మహిళలు కుట్టినటువంటి బ్లౌజ్ (ఒకటి), శారీ, పెట్టికోట్ (ఒకటి, "రంగు నలుపు తెలుపు లేకుండా") తీసుకొని ఉదయం 8 గం౹౹ల నుంచి మధ్యాహ్నం 2 గం౹౹ల లోపు వచ్చి ఒడి బియ్యం కార్యక్రమానికి హాజరు కావాలని కోరుతున్నాము.

# రాష్ట్ర స్థాయిలో సత్తాచాటి పతకాలతో రావాలి : స్రవంతి రామకృష్ణ

గన్నవరం, ఎల్లో సింగం
రాష్ట్ర స్థాయి షటిల్ బాడ్మింటన్ పోటీలలో సత్తా చాటి పతకాలతో తిరిగి రావాలని గన్నవరం స్రవంతి హై స్కూల్ ప్రిన్సిపాల్ కొమ్మినేని రామ కృష్ణ అన్నారు. పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో కే వి ఆర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన అండర్ 17 షటిల్ బాడ్మింటన్ బాల, బాలికల జిల్లా స్థాయి మరియు అండర్ 14 డివిజనల్ స్థాయి ఎంపికల కార్యక్రమానికి అతిధి గా విచ్చేసి ఆయన ఆదివారం నాడు మాట్లాడారు. విద్యార్థులు క్రమ శిక్షణ తో విద్య తో పాటు క్రీడలలో సమానంగా రాణించాలన్నారు. క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న బాల, బాలికలకు గతంలో సహకారం అందించామని భవిష్యత్ లో కూడా తోడ్పాటునందిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా పాఠశాల సమాఖ్య కార్యదర్శి జి. రాంబాబు గన్నవరం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కే.వి.ఆర్.కిషోర్ గన్నవరం నియోజక వర్గ క్రీడా సమన్వయ కర్త ధనియాల నాగరాజు, హీల్ ప్రతినిధి బి. సత్యనారాయణ రావు వ్యాయామ ఉపాధ్యాయులు కృష్ణ ప్రియ కే.వి. రామారావు, బాల కృష్ణ, మీరా సాహెబ్, టాన్య గిరి తదితరులు హాజరైనారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన అండర్ 17 బాల, బాలికల కృష్ణా జట్లు ఇవే ....

**బాలుర జట్టు**

టి. శేష సాయి శ్రీనివాస(యస్. ఆర్. యస్.వి ఆర్ కళాశాల మైలవరం )
ఇ. చరణ్ (శ్రీ చైతన్య స్కూల్ విజయవాడ)
షోయాబ్ ఖాన్ (డి.ఏ.వి స్కూల్ ఇబ్రహీం పట్నం)
పి. తేజస్విన్ (లోయోలా కళాశాల విజయవాడ)
పి. షాషిష్ (ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నిడమానూరు)
స్టాండ్ బై గా వి. ఓంకార్ శ్రీ (చైతన్య స్కూల్ విజయవాడ)లు ఎంపికైనట్లు పాఠశాల క్రీడా సమాఖ్య కార్యదర్శులు యం. అరుణ, జి. రాంబాబులు తెలిపారు.

**బాలికల జట్టు..**

ఐ. తన్వి (ఎట్కిన్సన్ స్కూల్ విజయవాడ)




కే. తనూజ (కృష్ణ వేణి కళాశాల విజయవాడ)
ఆర్. యస్విత సాయి (శ్రీచైతన్య స్కూల్ విజయవాడ )
డి. తేజస్విని (నారాయణ స్కూల్ భవాని పురం)
బి. వర్షిణి (యన్.యస్.యం స్కూల్ విజయవాడ)
స్థాండ్ బై గా వి. ఆస్థ (స్థాన్ రాక్ స్కూల్ విజయవాడ)లు ఎంపికైనట్లు అరుణ, రాంబాబులు తెలిపారు. ఎంపిన జట్లు ఈ నెల 5 తేదీ నుండి 7 వ తేదీ వరకు తిరుపతి లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో కృష్ణా జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తాయని వారు తెలిపారు.

# డాలర్ పెత్తనం ఇక సాగదు

## సదస్సులో ప్రముఖ పాత్రికేయులు ప్రబీర్ పురకాయస్త!

తిరుపతి (ఎల్లో సింగం)
సిఐటీయూ18 అఖిల భారత మహాసభలు పురస్కరించుకొని నేడు యశోద నగర్ లోని వేమనవిజ్ఞాన కేంద్రంలో ప్రముఖ కార్మిక ఉద్యమ నాయకుడు కామ్రేడ్ నండూరి ప్రసాద్ రావు స్మారక సెమినార్ ను, మధ్యతరగతి ఉద్యోగుల సమన్వయ కమిటీ కన్వీనర్ కే.ఎన్ .ఎన్ ప్రసాద్ రావు గారి అధ్యక్షతన



ప్రజాస్వామిక హక్కులపై దాడి అంశంపై సదస్సు జరిగింది. ఈ సదస్సులో ప్రముఖ పాత్రికేయుడు న్యూస్ క్లిక్ వ్యవస్థాపకుడు ప్రబీర్ పుర కాయస్థ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ట్రంపు అధికారంలోకి వచ్చిన తర్వాత భారత్ పై 50% సుంకాలు విధించాడని అన్నారు. అమెరికా తన పెత్తనాన్ని సోషలిస్ట్ దేశాలు నిలువరిస్తున్నాయని పేర్కొన్నారు. అన్ని దేశాలలో డాలర్ పెత్తనం కొనసాగించాలని అమెరికా చేస్తున్న ప్రయత్నాలు ఇక సాగవని ఆయన పేర్కొన్నారు. అమెరికా దేశంలోనే ట్రంప్ కి వ్యతిరేకంగా 70 దేశాలలో నిరసనలు తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. తన అహంకారం తగ్గించుకొని చైనాతో అమెరికా చర్చలు జరిపిందని, చివరికి చైనా మాట అమెరికా వినక తప్పలేదని తెలిపారు. భారతదేశంలో నూతన ఆర్థిక విధానాల వల్ల కార్మిక హక్కులపై దాడి పెరుగుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులని కాలరాస్తున్నాయని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం అమెరికాకు జూనియర్ భాగస్వామిగా మారిందన్నారు.

సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కందారపు మురళి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎనిమిది గంటల పని విధానం రద్దుచేసి రోజు 13 గంటల పని విధానాన్ని అమలు జరపాలని చేసిన చట్టం అమలు కోసం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం శాసన సభలో చట్ట సవరణ చేస్తే, వ్యతిరేకించాల్సిన వైసిపి కూడా సమర్థించిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీలు బిజెపికి లొంగిపోయాయని కార్మికుల హక్కులను కాలరాస్తున్న నోరు మెదపకపోవడం అన్యాయం అన్నారు. ఇదే వైఖరి కొనసాగితే నేపాల్ లో, శ్రీలంకలో వచ్చిన విధంగా కార్మిక వర్గం తిరగబడే రోజులు వస్తాయని, ఈ విషయాన్ని పాలకవర్గాలు గుర్తుపెట్టుకొని వ్యవహరించాలన్నారు. కార్మిక సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. టిటిడిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సదస్సులో సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఎస్ జై చంద్ర, టి సుబ్రమణ్యం, ఉపాధ్యక్షులు జి బాలసుబ్రమణ్యం, టి సుబ్రమణ్యం సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్గొన్నారు.

# ఉచిత రక్తదానం కార్యక్రమం







కుప్పం నవంబర్2 ఎల్లోసింగం
కుప్పం మండలం వెండుగంపల్లి %దీ.జ% కాలనీలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో కుప్పం ప్రజలు బాగుండాలని భావించి ఉచిత రక్తదాన శిబిరాన్ని నిర్వహించి 47 రకాల రక్త పరీక్షలు చేయించడం ఇది ఒక చరిత్రగా మిగిలిపోతుంది... ??
ఇది మంచి ప్రభుత్వం.. ??

# వైసీపీ శవరాజకీయాలు మానుకోవాలి

## రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్



రంపచోడవరం (ఎల్లో సింగం ప్రతినిధి):

శ్రీకాకుళం జిల్లా పలాస మండలం కాశీబుగ్గలో దైవ సన్నిధిలో తొక్కిసలాట వల్ల ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు దైర్యం చెప్పవలసింది పోయి దానిని వైసీపీ పార్టీ నాయకులు రాజకీయం చేయడం దురదృష్టకారమని అరకు పార్లమెంట్ అధ్యక్షులు, మాజీ మంత్రి రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయంలో ప్రత్యేక విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ కార్తీకమాసం కావడంతో భక్తులందరు దైవ దర్శనం కోసం భక్తులు అధిక సంఖ్యలో వెళ్ళటం వల్ల తొక్కిసలాట జరిగి భక్తులు మరణించడం తీవ్ర దిగ్భ్రాంతికి లోనాయమని ప్రభుత్వం వెంటనే స్పందించి భాధిత కుటుంబాలను పరామర్శించడం ఓదార్షడం కుటుంబాలను ఆదుకొనే కార్యక్రమం చేస్తుంటే పచ్చకామార్లు ఉన్నవాడికి లోకమంత పచ్చగా కనిపించినట్టు ఏ సందర్భంలో అయినా లేక ఏ పరిస్థితిలో అయినా ఎవ్వరు మరణించిన ప్రభుత్వంపై నిందలు మోపడం తప్ప మరి ఏ పని వైసీపీ పార్టీకి లేదని వైసీపీ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చి దైర్యం ఇవ్వాలి తప్ప శవరాజకీయాలు మానుకోవాలని అన్నారు ఇప్పటికే రాష్ట్ర కేంద్ర మంత్రులు నారా లోకేష్, కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రభుత్వం బాధిత కుటుంబలకు అండగా నిలుస్తుందని రాష్ట్ర కూటమి ప్రభుత్వనికి సలహాలు సూచనలు ఇచ్చే విధంగా ఉండాలి తప్పితే శవరాజకీయాలు నుండి వైసీపీ పార్టీ నాయకులు బయిటికి రావాలని వైసీపీ పార్టీకి రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ హితావు పలికారు ఈ కార్యక్రమంలో టీడీపీ అధికార ప్రతినిధి,బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, శోభకోట సర్పంచ్ పలాసి శశి భూషణం నాయుడు,మాజీ సర్పంచ్ వంతల పూర్ణ,టీడీపీ మహిళ ప్రధాన కార్యదర్శి కిముడు మహేశ్వరీ, క్లస్టర్ ఇంచార్జి త్రినాధ్, అరకు అసెంబ్లీ తెలుగు యువత ఆర్గనైజషన్ సెక్రటరీ దన్నుయిక రమేష్ టీడీపీ యువ నాయకులు చట్టు అప్పలరాజు,సోనారి కామేష్,బుక్క రాజేంద్ర,రాజు తదితరులు పాల్గొన్నారు

# గజ్జహల్లి లో మహిళ కిడ్నాప్ కు పన్నాగం

## ఇద్దరు మహిళలను నిర్బంధించిన బంధువులు

**-హొళగుంద పోలీస్ స్టేషన్ లో బాదిత మహిళ శివలింగమ్మ పిర్యాదు**

**-పోలీసుల అదుపులో నిందితులు**




హొళగుంద ఎల్లో సింగం న్యూస్

హొళగుంద మండలం గజ్జహల్లి గ్రామంలో దళిత మహిళ హరిజన శివలింగమ్మ కిడ్నాప్ కోసం రెక్కీ సమాచార సేకరణ వార్తలతో కలకలం రేగింది. పోలీసులకు బాధిత మహిళ ఫిర్యాదు , బంధువులు తెలిపిన వివరాల మేరకు గజ్జహల్లి గ్రామానికి చెందిన హరిజన శివలింగమ్మను హైదరాబాద్ ప్రాంతానికి చెందిన ఇద్దరు మహిళలు కిడ్నాప్ చేసే ఉద్దేశంతో గజ్జహల్లి పరిసర ప్రాంతంలో శివలింగమ్మ గురించి వివరాలు సేకరిస్తూ తాము గ్రామంలో బట్టల అంగడి పెట్టడానికి వచ్చినట్లు చెప్పి తాము బాడుగకు తీసుకున్న అంగడికి వైఫై నెట్వర్క్ పెట్టించడం వారి గురించి అడిగిన వివరాలకు పొంతన లేని సమాధానాలు చెప్పడంతో బాధిత మహిళ బంధువులు ఆ మహిళలను నిర్బంధించి పోలీసులకు అప్పగించారు. వివరాల్లోకి వెళితే గజ్జహల్లి గ్రామానికి చెందిన గ్రామానికి చెందిన హరిజన పరశురాం తన కుటుంబంతో హైదరాబాద్ కు వలస వెళ్లాడు. అక్కడ ఒక సైట్ లో ట్రాక్టర్ డ్రైవర్ గా , ట్రాక్టర్ లేబర్గా పనిచేస్తున్న హరిజన పరుశురాం, కుమారుడు హరిజన నాగరాజులకు రాజమండ్రి ప్రాంతానికి చెంది సైట్ సూపర్వైజర్ గా పని చేస్తున్న నాని అనే వ్యక్తి పరిచయం కావడం ఆ పరిచయం హద్దులు దాటి వ్యక్తిగత మరియు వివాహేతర సంబంధాలకు దారి తీయడం ఆ కుటుంబంలో వివాదాలకు దారితీసింది. ఆ వ్యక్తి హరిజన శివలింగమ్మ ను ట్రాప్ చేసి తన వెంట తీసుకుపోవడంతో హైదరాబాద్ నగరం మియాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన హరిజనపరుశురాం అక్కడి పోలీసుల సహకారంతో తన భార్యను వెంటబెట్టుకొని గ్రామానికి తీసుకువచ్చాడు. అయితే ఇక్కడికి వచ్చిన తర్వాత మరల ఆ మహిళ హైదరాబాద్ వెళ్లిపోవడం మరలా వెళ్లి తీసుకురావడం జరిగింది. హైద్రబాద్ నుండి వెనక్కి వచ్చినానంతరం గజహల్లి గ్రామంలోనే ఉంటూ వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ ఆ కుటుంబం జీవనం చేస్తోంది. అయితే తాజాగా నాని కొంతమంది పురుష మరియు మహిళలను వెంటబెట్టుకుని ఆదోనిలో ఉంటూ గజ్జహల్లి ప్రాంతంలో హరిజన శివలింగమ్మ కోసం వెతికించడం కలకలానికి దారితీసింది. ఎక్కడో బయట ప్రాంతానికి చెందిన వ్యక్తులు అదే గ్రామానికి చెందిన ఒక మహిళ కోసం బరితెగించి ధైర్యంగా సమాచార సేకరణ చేయడానికి ప్రయత్నించడం, ఆదోని గజ్జహల్లి రహదారిలో కూలి పనులకు పోయి వస్తున్న ఆ మహిళను అడ్డగించడం తమ వెంట రావాలని పిలవడం ఆ మహిళ తన కుటుంబ సభ్యులకు విషయాన్ని తెలియజేయడం వారు వెళ్లి గ్రామంలో దివ్య, సంధ్య అనే సంధ్య అనే మహిళలు ఉన్న ప్రాంతంలో వారిని విచారించడం వారు పొంతనలేని సమాధానాలు చెప్పడం వారిలో దివ్య అనే యువతి వద్ద హ్యూమన్ రైట్స్ జస్టిస్ కౌన్సిల్ సంస్థ యొక్క స్టేట్ మెంబర్షిప్ కార్డు ఉండడం అనేక రకాల అనుమానాలకు అవకాశం కల్పిస్తోంది. వారి వద్ద అసభ్యకరమైన వాట్సాప్ చాట్ ఉండడం వారు హ్యూమన్ ట్రాఫికింగ్ ముఠా అని అమాయకులైన మహిళలను వలలో వేసుకుని వారిని మాయమాటలతో స్వాధీన పరచుకొని వారి యొక్క శరీర భాగాలను అమ్మి వేయడం, ఇతర వ్యక్తులకు బ్రోతల్ కంపెనీలకు అమ్మి వేయడం లాంటివి చేస్తున్నారని అనుమానం అక్కడి బాధితుల బంధువుల్లో బలపడింది. దీంతో వారు ఆ మహిళలను నిర్బంధించి వారిని స్థానిక పోలీస్ స్టేషన్లో అప్పగించారు. బాధిత మహిళ శివలింగమ్మ తనను కిడ్నాప్ చేయడానికి వారు హైదరాబాద్ నుంచి వచ్చారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. వలస ప్రాంతం నుండి తమ జీవనం కోసం వెళ్లే మహిళలను ఈ విధంగా వంచిస్తున్న ముఠాపై లోతైన విచారణ జరిపి కేసు నమోదు చేసి బాధిత మహిళ హరిజన శివలింగమ్మకు రక్షణ కల్పించాలని ఎం ఆర్ పి ఎస్ డివిజన్ అధ్యక్షులు వెంకటేష్ మాదిగ అధికారులను డిమాండ్ చేశారు.



# దేవీపట్నం మండల టీడీపీ అనుబంధ సంఘాల ఎస్ సి కమిటీ అధ్యక్షులుగా పెనుముచ్చు రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా కత్తుల రాజు




దేవిపట్నం నవంబర్ 1(ఎల్లో సింగం ప్రతినిధి):

తూర్పు ఉదయం విలేకరి,రంపచోడవరం ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి ఆదేశాల మేరకు దేవీపట్నం మండల అనుబంధ సంఘాల ఎస్ సి కమిటీ సభ్యులను నియమించడం జరిగిందని మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు ఓ ప్రకటనలో తెలియజేశారు.మండల ఎస్ సి కమిటీ అధ్యక్షులుగా నియమితులయ్యారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం లి ప్రధాన కార్యదర్శిగా కత్తుల రాజు, ఉపాధ్యక్షులుగా మాకారపు వాసు, చవల ఏసు బాబు, కార్యనిర్వాహక కార్యదర్శిగా మిట్టపల్లి శ్రీనుబాబు, దారా శివయ్య, కొల్లి సత్యనారాయణ, కార్యదర్శులుగా మిరియాల రత్న మౌళి, కొల్లి నాగేశ్వరరావు, కంచుమర్తి పోచమ్మ, సభ్యులుగా పెనుముచ్చి శైలజ, దేవరపల్లి సీతాలు, మైలవరపు పాపమ్మ, మిట్టపల్లి జారీజ, మైలవరపు కృపమ్మ లను నియమించామని తెలియజేశారు.ఈ నియామకాల పట్ల నూతనంగా నియమితులైన సభ్యులందరూ మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారికి, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ గారికి, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ బాబు గారికి, రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే శిరీష దేవి గారికి, నియోజవర్గ పరిశీలకులు కొల్లు బోయిన శ్రీనివాస్ యాదవ్ గారికి, దేవీపట్నం మండల అధ్యక్షులు గోళ్ళ చంటిబాబు గారికి మండల నాయకులు అందరికి కూడా హృదయపూర్వక నమస్కారాలు తెలియజేశారు. అంతేకాకుండా టిడిపి పార్టీకి మరియు మాకు ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానని మరియు పార్టీ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకొని వెళ్తు అందరికి అందుబాటులో ఉంటామని తెలియజేశారు. కార్యక్రమంలో హడక్ కమిటీ సభ్యులు మాజీ మండల అధ్యక్షులు ముంద్రు మధుసూదన్ రావు,తైలం గంగాధర్, సొసైటీ అధ్యక్షులు మాగాపు బాబురావు,కొండ్ల చిన్న కొండారెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ జొన్నల రాంబాబు(నాని),ప్రధాన కార్యదర్శి కీర్తి గంగరాజు,కేశవరపు చంద్ర కుమార్(పండు),మాజీ తెలుగు యువత కార్యదర్శి చవలం శివరామకృష్ణ, అరకు పార్లమెంటు బీసీ ఉపాధ్యక్షులు ముచ్చు నాగేశ్వరరావు,అడబాల వీరభద్రరావు, మండల బీసీ అధ్యక్షులు ముచ్చు త్రిమూర్తులు,సొసైటీ డైరెక్టర్ పల్లపాటి నాగేశ్వరరావు, తెలుగు యువత అధ్యక్షులు జొన్నల శ్రీనివాస్, పేరుగాని ఏసు,ఈత శివాజీ, కాసాని వెంకటేశ్వరరావు, మట్ట నరసింహమూర్తి(కాపు), కొత్తపల్లి సత్యనారాయణ, కారం పోచమ్మ, పుట్టపల్లి మల్లేష్,కర్రి రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# భామిని లో వైసీపీ నుండి 150 కుటుంబాలు జనసేనలో చేరిక



సీతంపేట నవంబర్ 2 (ఎల్లోసింగం)

పాలకొండ నియోజకవర్గం భామిని మండలం నులకజోడు గ్రామానికి చెందిన వైఎస్సార్ సిపి నుండి 150 కుటుంబాలు తో సహ నాలుగు వార్డ్ మెంబర్లు ఆదివారం పాలకొండ నియోజకవర్గం శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ సమక్షంలో జనసేన పార్టీ లో చేరారు.చేరినవారులో వార్డు మెంబర్లు కోలక రామారావు, ముగడ ప్రసాద్, యలమల రాజేష్ ,కర్రి సంజీవరావు ఉన్నారు.ఈమేరకు ఎమ్మెల్యే వారికి జనసేన కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు . గ్రామం లో 200 మందితో సుమారుగా 150 కుటుంబాలు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యక్షులు రాష్ట్ర తూర్పు కాపు కార్పోరేషన్ డైరెక్టర్ గర్భన సత్తిబాబు, ఎఎంసి చైర్మన్ తోయక సంధ్యరాణి,జీసిసి రాష్ట్ర డైరక్టర్ నిమ్మల నిబ్రం,భామిని మండల నాయుకులు రుంకు కిరణ్, నులకజోడు జనసేన నాయుకులు,వీరఘట్ట జనసేన నాయకులు ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సంయుక్త కార్యదర్శి జానీ, ఎన్ ఆర్ ఐ కర్రి ఢిల్లీఈశ్వర్ రావు,చందు, నగేష్, శంకర్, రామారావు, చంటిబాబు,పాలకొండ నియోజకవర్గం నాయుకులు తదితరులు పాల్గొన్నారు.



12 | ఎల్లో సింగం YELLOW SINGAM
General News
సోమవారం 3 నవంబర్ 2025
www.yellowsingam.com

## దీప్తి మ్యాజిక్, షెఫాలీ సునామీతో

# ప్రపంచకప్ భారత్ సొంతం

మహిళల వన్డే ప్రపంచకప్ 2025లో భారత మహిళా జట్టు చరిత్రను సృష్టించింది. నవీ ముంబయి వేదికగా ఆదివారం జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్లో హర్మన్‌ప్రీత్ కౌర్ నాయకత్వంలోని టీమ్‌ఇండియా సమష్టిగా రాణించి 52 పరుగుల తేడాతో సౌతాఫ్రికాపై ఘనవిజయం సాధించింది. 47 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు ముగింపు పలుకుతూ భారత అమ్మాయిలు తొలిసారిగా ప్రపంచకప్‌ను ముద్దాడారు. అభిమానులతో కిక్కిరిసిన స్టేడియంలో "వందేమాతరం" నినాదాలు మార్మోగుతుండగా టీమిండియా విజయం కేవలం ట్రోఫీ కాదు, దేశ గౌరవానికి ప్రతీకగా నిలిచింది. షెఫాలీ వర్మ ఆల్‌రౌండ్ షో, దీప్తి శర్మ స్పిన్ మ్యాజిక్, అమన్‌జోత్ కౌర్ అద్భుత త్రో – ఈ త్రివేణి భారత విజయం వెనుక కీలక బలమయ్యాయి. ఈ చారిత్రాత్మక విజయం మహిళా క్రికెట్ భవిష్యత్తుకు కొత్త ద్వారం తెరిచింది.




### వర్మ.. శర్మ ఆల్‌రౌండ్ షో

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 298 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఓపెనర్ షెఫాలీ వర్మ(78 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లతో 87), దీప్తి శర్మ(58 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 58) హాఫ్ సెంచరీలతో రాణించగా.. స్మృతి మంధాన(58 బంతుల్లో 8 ఫోర్లతో 45), రిచా ఘోష్(24 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 34) కీలక ఇన్నింగ్స్ ఆడారు. సౌతాఫ్రికా బౌలర్లలో ఖాక(3/58) మూడు వికెట్లు తీయగా.. మ్లబా, డిక్లెర్క్, ట్రయాన్ తలో వికెట్ తీసారు.

అనంతరం సౌతాఫ్రికా 45.3 ఓవర్లలో 246 పరుగులకు కుప్పకూలి ఓటమిపాలైంది. కెప్టెన్ లారా వోల్వార్డ్(98 బంతుల్లో 11 ఫోర్లు, సిక్స్‌తో 101) సెంచరీతో ఒంటరి పోరాటం చేసినా ఫలితం లేకపోయింది. ఇతర బ్యాటర్లలో డెర్కసెన్(37 బంతుల్లో ఫోర్, 2 సిక్స్‌లతో 35) మినహా మరే బ్యాటర్ కూడా స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేదు. భారత బౌలర్లలో దీప్తి శర్మ(5/39) ఐదు వికెట్లతో సౌతాఫ్రికా పతనాన్ని శాసించగా.. షెఫాలీ వర్మ(2/36) రెండు వికెట్లు పడగొట్టింది. తెలుగు తేజం శ్రీ చరణి(1/48)కి ఒక వికెట్ దక్కింది.

### అమన్‌జోత్ మెరుపు త్రో..

299 పరుగుల భారీ లక్ష్య చేధనలో సౌతాఫ్రికాకు మెరుగైన ఆరంభం లభించింది. ఓపెనర్లు లారా వోల్వార్డ్, తజ్మిన్ బ్రిట్స్(23) ఆచితూచి ఆడారు. తొలి వికెట్‌కు 51 పరుగులు జోడించిన ఈ జోడీని అమన్ జోత్ కౌర్ స్టన్నింగ్ ఫీల్డింగ్‌తో విడదీసింది. కళ్లు చెదిరే త్రో సాయంతో తజ్మిన్ బ్రిట్స్‌ను రనౌట్‌గా పెవిలియన్ చేర్చింది. దాంతో పవర్ ప్లేలో సౌతాఫ్రికా వికెట్ నష్టానికి 52 పరుగులు చేసింది. ఆ వెంటనే హర్మన్‌ప్రీత్ కౌర్ తమ స్పెషలిస్ట్ స్పిన్నర్ శ్రీచరణిని బరిలోకి దించి ఫలితాన్ని రాబట్టింది. బోష్(0)ను శ్రీ చరణి ఎల్బీగా పెవిలియన్ చేర్చింది.

### ఔటాఫ్ సిలబస్‌లా..

ఈ క్రమంలో బ్యాటింగ్‌కు వచ్చిన సునే లూస్(23)తో కలిసి లారా వోల్వార్డ్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించింది. 45 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకుంది. ఓపికగా ఆడిన ఈ జోడీ సింగిల్స్ తీస్తూ స్కోర్ బోర్డును ముందుకు నడిపించింది. ఈ జోడీని విడదీసేందుకు హర్మన్‌ప్రీత్ కౌర్ తెలివిగా షెఫాలీ వర్మను బౌలింగ్‌కు తీసుకొచ్చింది. ఔటాఫ్ సిలబస్‌లో బౌలింగ్ చేసిన షెఫాలీ వర్మ రెండో బంతికే సునే లూస్‌ను రిటర్న్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చింది. దాంతో మూడో వికెట్‌కు నమోదైన 52 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. తన మరుసటి ఓవర్‌లో డేంజరస్ మరిజన్నే కాప్(4)ను కీపర్ క్యాచ్‌గా షెఫాలీ పెవిలియన్ చేర్చింది.

### లారా వోల్వార్డ్ సెంచరీ..

అనంతరం సినోలా జఫ్తా కాసేపు పోరాడగా.. దీప్తి శర్మ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చింది. బ్యాటింగ్‌కు డెరెస్కెన్ రాగా.. లారా వోల్వార్డ్ ఆచితూచి ఆడింది. దాంతో 35 బంతులపాటు సౌతాఫ్రికాకు బౌండరీ రాలేదు. ఇదే సమయంలో డెర్కెసన్‌కు రాధా యాదవ్ హై ఫుల్ టాస్‌తో భారీ సిక్సర్ సమర్పించుకుంది. ఇది నో బాల్ కాగా.. ఫ్రీహిట్ అయిన మరుసటి బంతిని కూడా డెర్కెసన్ సిక్సర్ తరలించింది. దాంతో సఫారీ టీమ్‌పై ఒత్తిడి తగ్గింది. ఈ ఇద్దరూ కాసేపు భారత బౌలర్లను ఇబ్బంది పెట్టారు.

డెర్కెసన్ ఇచ్చిన ఈజీ క్యాచ్‌ను కూడా దీప్తి శర్మ నేలపాలు చేసింది. మరోవైపు లారా వోల్వార్డ్ 96 బంతుల్లో శతకాన్ని పూర్తి చేసుకుంది. ఆ వెంటనే డెర్కెసన్‌ను దీప్తి శర్మ స్టన్నింగ్ యార్కర్‌తో క్లీన్ బౌల్డ్ చేసి మ్యాచ్‌ను మలుపు తిప్పింది. దాంతో 6వ వికెట్‌కు నమోదైన 61 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది.

### అమన్ జోత్ కౌర్ స్టన్నింగ్ క్యాచ్

తన మరుసటి ఓవర్‌లో డేంజరస్ లారా వోల్వార్డ్‌ను పెవిలియన్ చేర్చి విజయాన్ని ఖాయం చేసింది. లారా ఇచ్చిన క్యాచ్‌ను అమన్ జోత్ అద్భుతంగా ఉంది. ఈ క్యాచ్ టోర్నీకే హైలైట్‌గా నిలిచింది. ఆ తర్వాత డిక్లెర్క్ ఇచ్చిన సునాయస క్యాచ్‌ను జెమీమా వదిలేసింది. కానీ ఖాక(1)ను దీప్తి శర్మ అద్భుత త్రో సాయంతో రనౌట్ చేయడంతో సఫారీ టీమ్‌పై ఒత్తిడి పెరిగింది. డీక్లెర్క్(18) కాస్త పోరాడినా.. ఆమెను దీప్తి శర్మ క్యాచ్ ఔట్ చేసి భారత విజయ లాంఛనాన్ని పూర్తి చేసింది.







